TIMES OF VARTHA (07-02-24)ffR_times of varha main (13-2).qxd 2/7/2024 6:39 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

SCAN ME

తెలంగాణ | బుధవారం, 07 - ఫిబ్రవరి - 2024 | సంపుటి : 16 | సంచిక : 213 | పేజీలు 10 | వెల : 6/-


## కృష్ణా ప్రాజెక్టుల కోసం

# మరో ఉద్యమం

- నల్లగొండ నుంచే మలి పోరాటం
- కేంద్రం చేతికి జుట్లు ఇచ్చిన కాంగ్రెస్
- మా నీళ్లు మాకే అని పోరాడిన చరిత్ర మనది
- 13న నల్లగొండలో భారీ బహిరంగ సభ
- గతంలో మేము కేంద్రం ఒత్తిడికి తలొగ్గలే
- పోరాటాలు మాకు కొత్త కాదని హెచ్చరిక
- కృష్ణాపరివాహక ప్రాంతాల ప్రతినిధులతో కెసిఆర్ సమావేశం



హైదరాబాద్,ఫిబ్రవరి 6 : తెలంగాణ ప్రయోజనాలు కాపాడుకునేలా కృష్ణా ప్రాజెక్టుల కోసం పోరాటం చేసేందుకు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కే చంద్రశేఖర్ రావు సిద్ధమయ్యారు. తెలంగాణ రైతాంగ ప్రయోజనాలకు నష్టం వాటి ల్లేలా.. కృష్ణా ప్రాజెక్టులను కేఆర్ఎంబికి అప్ప గిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తెలంగాణ వ్యతిరేక వైఖరిని ఖండిస్తూ కేంద్రం నుంచి తెలంగాణ సాగునీటి హక్కులను కాపాడునేం దుకు.. ఈనెల 13న నల్గొండలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటించారు. కృష్ణా నదీ జలాలపై తెలంగాణ హక్కులను కాపాడుకోవడం కోసం ఎంతకైనా పోరాడుతామని స్పష్టం చేశారు. నాడు ఉద్యమం నడిపించి తెలంగాణను మిగతా 10లో..





## మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు అభివృద్ధి

- సిఎం రేవంత్‌తో పలువురు కంపెనీ ప్రతినిధుల భేటీ



హైదరాబాద్,ఫిబ్రవరి6 : హైదరాబాద్ మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును చేపట్టేందుకు ప్రపంచ వ్యాప్తంగా పేరొందిన కంపెనీలు ఆసక్తి చూపుతున్నాయి. మంగళవారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పలు కంపెనీల ప్రతినిధులతో భేటీ అయ్యారు. ఇటీవల లండన్, దుబాయ్ పర్యటనలో ముఖ్యమంత్రి అక్కడి రివర్ ఫ్రంట్ ప్రాజెక్టులను పరిశీలించారు. దుబాయ్ లో పలు విదేశీ కంపెనీలు, డిజైన్ ఎలానింగ్ ఆర్కిటెక్చర్ సంస్థల ప్రతినిధులు, కన్‌స్టలెన్సీ నిపుణులతో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. తదుపరి సంప్రదింపుల్లో భాగంగా హైదరాబాద్ అర్బన్ డెవెలప్మెంట్ అథారిటీ, మూసీ డెవెలప్మెంట్ కార్పొరేషన్ అధికారులు వివిధ కంపెనీలతో చర్చలు జరుపుతున్నారు. ఇందులో భాగంగా సింగపూర్ కు చెందిన మెయిన్హార్డ్ట్ కంపెనీ ప్రతినిధులు సీఎంతో భేటీ అయ్యారు. వివిధ దేశాల్లో తాము చేపట్టిన ప్రాజెక్టు డిజైన్లతో మిగతా 10లో..

## కాళేశ్వరంతో తెలంగాణ సర్వనాశనం

- కృష్ణా జలాలపై దమ్ముంటే చర్చకు రావాలి
- కెసిఆర్‌కు మంత్రి ఉత్తమ్ సవాల్



హైదరాబాద్,ఫిబ్రవరి6 : కాళేశ్వరంతో తెలంగాణను మాజీ సీఎం కేసీఆర్ సర్వనాశనం చేశారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం నాడు సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో 14 స్థానాలు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌కు ఒక్క స్థానం కూడా రాదని చెప్పారు. నల్గొండలో సభ పెట్టడం కాదని.. కృష్ణా జలాలపై చర్చకు రావాలని సవాల్ విసిరారు. కేసీఆర్ తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తాము అడిగిన ప్రశ్నలకు కేసీఆర్ ఎందుకు సమాధానం చెప్పడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ ఏపీ సీఎం జగన్‌తో ఎందుకు ఏకాంత చర్చలు జరిపారని నిలదీశారు. కేసీఆర్, జగన్ కలిసి తెలంగాణపై కుట్ర చేశారని ధ్వజమెత్తారు. కేసీఆర్ వల్ల తెలంగాణకు తీవ్రమైన నష్టం కలిగిందని తెలిపారు. కాసుల కక్కుర్తితో కేసీఆర్ చేపట్టిన ప్రాజెక్టులు కూలిపోతున్నాయని మంత్రి ఉత్తమ్ ఆరోపించారు. మిగతా 10లో..

## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం



- గ్రూప్-1లో మరో 60 పోస్టుల పెంపు
- 563కు పెరిగిన పోస్టుల సంఖ్య


హైదరాబాద్,ఫిబ్రవరి 6 : తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గ్రూప్ 1లో పోస్టుల సంఖ్యను పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం 60 పోస్టులు అదనంగా పెంచింది. గతంలో 503 పోస్టులకు టీఎస్పీయస్సీ నోటిఫికేషన్ ఇచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా మరో 60 పోస్టులకు ఆమోదం తెలపడంతో ఆ సంఖ్య 563కు పెరిగింది. మొత్తం పోస్టులకు వీలైనంత త్వరలో నోటిఫికేషన్ ఇవ్వాలని తెలంగాణ సర్కార్ టీఎస్‌పీఎస్సీకి ఆదేశాలు జారీ చేసింది. కాగా గ్రూప్-1లో 19 విభాగాల్లో 503 పోస్టులను ఇంటర్వ్యూలు లేకుండానే భర్తీ చేయాలని గత ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ప్రిలిమ్స్, మెయిన్స్ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేయాలని టీఎస్‌పీఎస్సీ అప్పట్లో నిర్ణయించింది. ఈ మేరకు ఏర్పాట్లు కూడా చేసి గతేడాది జూన్ 11న ప్రిలిమ్స్ రాత పరీక్షను నిర్వహించింది. ఈ పరీక్షకు దాదాపు 2.32లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. అయితే అనూహ్యంగా పేపర్ లీకేజీకి వ్యవహారం బయటపడటంతో పెద్ద ఎత్తున దుమారం రేగింది. గ్రూప్ 1తో సహా పలు పరీక్షల పేపర్లు రాత పరీక్షకు ముందే వివిధ వ్యక్తుల చేతుల్లోకి చేరినట్లు సీబీఐ ఆధారాలతో సహా నిరూపించింది. దీంతో గ్రూప్ 1తోపాటు పలు పరీక్షలను రద్దు చేస్తూ హైకోర్టు తీర్పు వెలువరించింది. ఆ తర్వాత హైకోర్టు ఆదేశాల మేరకు రెండో సారి గ్రూప్ 1 పరీక్షను టీఎస్పీయస్సీ నిర్వహించింది. ఆ పరీక్ష కూడా రద్దయిన విషయం తెలిసిందే. తాజాగా పెరిగిన పోస్టులతో కొత్తగా మరోమారు గ్రూప్ 1 నోటిఫికేషన్ ఇచ్చి, సజావుగా పరీక్షలను నిర్వహించాలని యోచిస్తోంది. మిగతా 10లో..

## టీఎస్ ఈఏపీసెట్ షెడ్యూలు విడుదల

**ఫిబ్రవరి 21న ఈఏపీసెట్ నోటిఫికేషన్**

**26 నుంచి ఏప్రిల్ 6 వరకు దరఖాస్తులు స్వీకరణ**

**మే 9 నుంచి 12 వరకు పరీక్షలు**




హైదరాబాద్,ఫిబ్రవరి6: తెలంగాణలో ఇంజినీరింగ్, ఫార్మా, అగ్రికల్చర్ కోర్సుల్లో 2024-25 విద్యా సంవత్సరానికి సం బంధించి నిర్వహించనున్న 'టీఎస్ ఈఏపీ సెట్ షెడ్యూలు విడుదలైంది. ప్రకటించిన షెడ్యూలు ప్రకారం ఫిబ్రవరి 21న ఈఏపీసెట్ నోటిఫికేషన్ వెలువడనుంది. ఫిబ్రవరి 26 నుంచి ఏప్రిల్ 6 వరకు విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించ నున్నారు. మే 9 నుంచి 12 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. మే 9 నుంచి 11 వరకు ఎంసెట్ ఇంజినీరింగ్ కోర్సులకు ఎంట్రెన్స్ ఎగ్జామ్ నిర్వహించనున్నారు. అలాగే మే 12న అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ ప్రవేశ పరీక్ష జరగనుంది. ఉన్నత విద్యామండలి ఇటీవలే ఎంసెట్ పేరును ఈఏపీసెట్‌గా మార్చిన సంగతి తెలిసిందే. జేఎన్టీయూ హైదరాబాద్ పరీక్షలు నిర్వహించనుంది. ఇతర ఉమ్మడి ప్రవేశ పరీక్షల షెడ్యూలు ఇలా..ఉన్నాయి. టీఎస్ ఈసెట్ ప్రవేశ పరీక్షను మే 6న నిర్వహించనున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలో పరీక్ష జరగనుంది. బీఈడీ కోర్సులో ప్రవేశాలకు ఉద్దేశించిన టీఎస్ ఎడ్‌సెట్ ప్రవేశ పరీక్ష మే 23న జరగనుంది. నల్గొండలోని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఈ పరీక్షను నిర్వహించనుంది. రాష్ట్రంలోని లా కాలేజీల్లో 3 సంవత్సరాలు, 5 సంవత్సరాల లా కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే 'టీఎస్ లా సెట్ 2024 పరీక్షను జూన్ 3న నిర్వహించనున్నారు. అదే విధంగా పీజీ లా కోర్సుల్లో ప్రవేశాల కోసం ఎల్ఎల్ఎం ఎంట్రెన్స్ టెస్టును కూడా అదేరోజు నిర్వహించనున్నారు. లాసెట్, పీజీ ఎల్‌సెట్‌లను ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించనుంది. ఎంబీఏ, ఎంసీఏ

TIMES OF VARTHA (07-02-24)ffR_times of varha main (13-2).qxd 2/7/2024 6:39 AM Page 2



టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
07-02-2024



## హాస్పిటల్ కార్మికులకు 3.నెలల బకాయి వేతనాలు చెల్లించాలి:ఏఐటీయూసీ డిమాండ్



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ ఏరియా హాస్పిటల్,ఎం సి హెచ్ హాస్పిటల్ లో పనిచేస్తున్న పేషెంట్ కేర్, సెక్యూరిటీ,శానిటేషన్ కార్మికులకు రావాల్సిన మూడు నెలల బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం నాడు సూపరిండెంట్ డాక్టర్ పి.శ్రీనివాస ప్రసాద్ కి వినది ;పత్రం ఇవ్వడం జరిగింది.దీనిని ఉద్దేశించి ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు దుబాస్ రాములు మాట్లాడుతూ వీరభద్ర ఎంటర్ప్రైజెస్ ఏజెన్సీ కాంట్రాక్టర్ స్పందించి వెంటనే మూడు నెలల బకాయి వేతనాలు చెల్లించాలని ఆయన తెలిపారు.అలాగే కార్మికులందరికీ పి ఎఫ్, ఈఎస్ఐ కల్పించి,పీఎఫ్ జాబితా కార్మికులది తెలియ జేయాలని ఆయన అన్నారు.శాని టేషన్ కార్మి కుల సంఖ్యను పెంచాలని ఆయన తెలిపారు.ఫిబ్రవరి 16వ తేదీన జరిగే సమ్మెను జయ ప్రదం చేయండి ఫిబ్రవరి 16వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో భాగంగా బాన్సువాడలో జరిగే సమ్మెను జయప్రదం చేయాలని.కార్మికుల సిద్ధం కావాలని తెలియజేస్తూ బాన్సువాడ హాస్పటల్ సూపరిండెంట్ కి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పి ంచాలని,23.జాతీయ,పండగ,ఆర్జిత సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్య క్రమంలో కమరుద్దీన్, సంతోష్ గౌడ్,రేణుక,సుశీల,రాజు,కృష్ణ,సురేందర్ గౌడ్, పాల్గొన్నారు

# హాలో బీసీ – చలో ఢిల్లీ

**- పార్లమెంట్ ముట్టడి, జాతీయ ఓబీసీ మహాసభ కరపత్రాల ఆవిష్కరణ**

**- నీల నాగరాజు ముదిరాజ్ జిల్లా అధ్యక్షులు**



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

జిల్లా కేంద్రంలోని బీసీ కళాశాల వసతి గృహంలో మంగళవారం జరిగిన సమావేశంలో బీసీ ల చలో ఢిల్లీ కరపత్రాల ఆవిష్కరణ చేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజ్ మాట్లాడుతూ దేశంలో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు లేని సామాజిక వర్గం కేవలం బీసీలే అని అన్నారు. ఇటీవలే నూతనంగా ప్రవేశపెట్టిన అగ్రవర్ణ రిజర్వేషన్ లైన ఇ.డబ్ల్యు.ఎస్. రిజర్వేషన్లు కూడా వారి జనాభా కంటే రెండు, మూడు శాతం అధికంగానే కల్పించారన్నారు.జాతీయ జనగణనలో బీసీ కులాల గణన చేపట్టాలని, బీసీలు కేంద్ర ప్రభుత్వానికి విన్నవించినా చెవికి ఎక్కడం లేదని, బీసీ గణన లేకుంటే బీసీల అస్తిత్వమే లేదన్నారు. జనాభా దామాషా ప్రకారం బీసీల వాటా బీసీలకె దక్కాలన్నారు. దేశంలో రిజర్వేషన్లు పొందుతున్న ఏ వర్గానికి లేని క్రిమిలేయర్ ఒక్క బీసీలపైనే అమలు చేస్తున్నారని, దీని వల్ల బీసీలకు దక్కాల్సిన 27 శాతం రిజర్వేషన్లు సంపూర్ణంగా దక్కడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వంలో ప్రస్తుతం 72 మంత్రిత్వ శాఖలు ఉంటే, 60 కోట్ల మంది బీసీల సంక్షేమానికి మాత్రం ఒక ప్రత్యేక మంత్రిత్వ శాఖ లేకపోవడం దారుణమన్నారు.మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కొటా దక్కాలన్నారు.దేశవ్యాప్తంగా జరిగే జనగణనలో బీసీల గణన చేపట్టాలని,చట్టసభల్లో బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని, జనాభా దామాషా ప్రకారం బీసీల రిజర్వేషన్లు పెంచాలనే ప్రధాన డిమాండ్ తో ఢిల్లీలో ఫిబ్రవరి 8 న పార్లమెంట్ ముట్టడి,9 న ఓబీసీ జాతీయ సభ ఉంటుందని, ఈ కార్యక్రమంలో దేశంలోని బీసీలందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి ఢిల్లీలో బీసీల సత్తా చాటుదామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి దయాకర్, మహేష్, నాయకులు అవినాష్,రాహుల్,మణికంఠ,సాయి కిరణ్, కృష్ణ, గణేష్, విష్ణు, రక్షిత్, అరవింద్,నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## కొల్లూరు, నాగారం, గ్రామాలలో ఎన్ఎస్ఎస్ విద్యార్థినుల ర్యాలీ

టైల్స్ ఆఫ్ వార్తు–బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం కొల్లూరు, నాగారం, గ్రామాలలో శీతాకాల ప్రత్యేక ఎన్ఎస్ఎస్ శిబిరంలో భాగంగా బాన్సువాడ జూనియర్ మహిళా కళాశాల విద్యార్థినిలు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు చదవడానికి రాణి మహిళలకు సంతకం, ఇంటిపేరు, వచ్చే విధంగా అక్షరాభ్యాసం చేయించారు. తాగునీటిని వృధా చేయరాదు సంరక్షణకై అవగాహన కల్పించి ఇంకో గుంతల ప్రాముఖ్యతను ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరించారు. నాగారం గ్రామంలోని పల్లె ప్రకృతి వనంని శుభ్రం చేసి ,సున్నం వేసి శ్రమదానం చేశారు. రామాలయం పరిసర వాతావరణం శుభ్రం చేశారు ప్రధాన రోడ్డుకు బగర్టైన్ వేయడం జరిగింది. పాఠశాల ప్రహరీ గోడ పక్కన నూతనంగా మొక్కలు నాటి నీరు పోయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మద్ది గంగాధర్ ఉపాధ్యాయులు పద్మ శ్రీదేవి స్వప్న అనుపమ శ్రీనివాసరావు రమేష్ రావు జాఫర్ తో పాటు గ్రామ కార్యదర్శులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, గ్రామ పెద్దలు, తదితరులు, పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పికి వినతిపత్రం అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

న్యాయవాది సింజిత్ గౌడ్ పై దాడి చేసిన పోలీసులపై చర్య తీసుకోవాలని మంగళవారం కామారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ న్యాయవాదులు ఎస్పి సింధు శర్మను కలిశారు.సంఘటన జరిగిన తీరును జిల్లా ఎస్పీ సింధు శర్మ కు వివరించారు.అతిగా ప్రవర్తించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళ వారం వినతి పత్రం అందజేశారు.దీనిపై స్పందించిన ఎస్పీ సంఘటనపై సమగ్ర విచారణ జరిపిస్తానని,అనంతరం బాధ్యులుగా తేలిన అందరిపై చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు అతి మాముల శ్రీధర్,కార్యదర్శి బండారు సురేందర్ రెడ్డి,కోశాధికారి సూర్యప్రసాద్, ఉపాధ్యక్షులు కోల శ్రీకాంత్ గౌడ్,సీనియర్ న్యాయ వాదులు జగన్నాథం,రత్నాకర్ రావు,నరేందర్ రెడ్డి, దామో దర్ రెడ్డి,సిద్ధ రాములు,బిక్షపతి,గంగాధర్,రాజు,రజనీకాంత్,భార్గవ్‌న్యాయవాదులు పాల్గొన్నారు.

## అడ్లూర్ రోడ్డులో రైల్వే హద్దులు సరి చేసిన రైల్వే, రోడ్డు భవనాల శాఖ అధికారులు.



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

కామారెడ్డి పట్టణంలోని అడ్లూర్ రోడ్డు విస్తరణలో భాగంగా రైల్వే శాఖ అధికారులు,రైల్వే మార్గం నుండి 22 మీటర్ల దూరం వరకు రైల్వే హద్దులను మంగళవారం సరి చేసారు.ఈ కార్య క్రమంలో రైల్వే శాఖ అధికారులు సీనియర్ సెక్షన్ ఇంజనీర్ నాగభూషణం చారీ, జూని యర్ ఇంజనీర్ రవి కుమార్ గౌతం,రోడ్డు భవనాల శాఖ అధికారులు డిప్యూటి ఎగ్జి క్యూటివ్ ఇంజ నీర్ జాలిగామ శ్రీనివాస్,అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవి తేజ,బీజేపీ పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న మాజీ సర్పంచ్

**అంత్యక్రియల కోసం పదివేల రూపాయల ఆర్థిక సాయం**

టైమ్స్ ఆఫ్ వార్త – సదాశివనగర్

సదాశివనగర్ మండలం అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామనికి చెందిన చిలమల బాలరాజ్ (చిన్నారెడ్డి) మృతి చెందాడు. అంత్యక్రియల కోసం మృతుని కుటుంబానికి అదే గ్రామ మాజీ సర్పంచ్ బొల్లిపల్లి రాములు పదివేల రూపాయల ఆర్థిక సాయం అందించి మానవత్వం చాటుకున్నాడు. సర్పంచ్ గా ఉన్న సమయంలో బాలరాజ్ పంచాయతీ కార్మికుడిగా పనిచేసి గ్రామానికి ఎన్నో సేవలు అందించారు. ఆయన మరణ వార్త విని గ్రామస్తులు కన్నీరు మున్నీరుగా విలపించారు

## బాల్క సుమన్ చిత్ర పటం దహనం



టైమ్స్ ఆఫ్ వార్త రాజంపేట

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ని బి ఆర్ ఎస్ నాయకులు బాల్క సుమన్ వ్యాఖ్యలను ఖండిస్తూ మంగళవారం బసవన్నపల్లి గ్రామంలో కాంగ్రెస్ శ్రేణులు బాల్క సుమన్ దిష్టిబొమ్మను దహనం చేశారు.బాల్క సుమన్ అహంకార పూరిత వ్యాఖ్యలకు తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, శశికాంత్ రెడ్డి, సంజీవ్ రెడ్డి, సహదేవ్, తదితర కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

## నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి



టైమ్స్ అఫ్ వార్త – మెదక్

మెదక్ జిల్లా కేంద్రంలో భువనగిరి బాలికల జంట ఆత్మహత్య కేసులో అనుమానాలు ఉన్నాయని,వారు భువనగిరి జిల్లా ఎస్సి బాలికల సంక్షేమ వసతి గృహంలో అనుమాన స్థితిలో చనిపోయారనీ,మృతి కి సంబంధించిన వివరాలు తెలుసుకొని,వారికి వారి కుటుంబాలకు న్యాయం చేయాలనీ,ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉదయ్ కిరణ్ కుమార్ విద్యార్థులు డిమాండ్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ఏబివిపి జిల్లా పాల్గొన్నారు.

## వీధుల డుమ్మాకొట్టిన ఉపాధ్యాయురాలు సస్పెండ్

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం హనుమాజీపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయురాలుగా విధులకు గైర్హాజరు కావడంతో రజినిప్రియను జిల్లా విద్యాధికారి రాజు మంగళవారం సస్పెండ్ చేశారు. ఉపాధ్యాయురాలిగా నాలుగు నెలలుగా పాఠశాలకు హాజరు కాకపోవడంతో చర్యలు తీసుకున్నట్లు మండల విద్యాధికారి పి .నాగేశ్వరరావు తెలిపారు.

# మండలం నుండి భారీగా సిద్ధిపేటకు తరలిన నాయకులు

**- బాల్క సుమన్ చిత్ర పటం దహనం**






టైమ్స్ ఆఫ్ వార్త రామాయంపేట – మెదక్

మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ నాయకులు బాల్క సుమన్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలపై నిరసనగా మంగళవారం రామాయంపేట మండల కేంద్రంలో స్వామీ వివేకానంద చౌరస్తా వద్ద భారీ నిరసన కార్యక్రమం చేపట్టి, బాల్క సుమన్ చిత్రపటానికి చెప్పుతో కొట్టి, అనంతరం చిత్రపటాన్ని దహనం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యను ఉపసంహరించుకోవాలని, వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు. పది సంవత్సరాలు అధికారంలో ఉండి కూడా దొరల కాలు మొక్కుతూ ఊడిగం చేస్తూ వచ్చావు. ఎప్పుడైనా నీ నియోజక వర్గం ప్రజలను కానీ, నీ వర్గానికి కానీ, ఎవ్వరికైనా ఒక్కరికి న్యాయం చేసావా అని, ఎలాంటి సహాయ సహకారం లేదు. కాబట్టి నీ నియోజకవర్గ ప్రజలు నిన్ను తరిమి కొట్టారని హెచ్చరించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు మాట్లాడుతూ మైనంపల్లి హనుమంతరావు మంగళవారం సిద్దిపేట లో తలపెట్టిన భారీ కార్యక్రమం పార్టీ కార్యాలయం నుండి భారీ ఎత్తున సిద్దిపేటకు బయలుదేరారు.

## ఎనిమిది రోజులు గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ



టైమ్స్ ఆఫ్ వార్త రాజంపేట

నేటి నుండి ఎనిమిది రోజులుగా వివిధ గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ కార్యక్రమాలు చేపట్టాలని ఎంపిడివో కార్యాలయంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ నెల తేదీ 7-02-2024 నుండి తేదీ 14-02-204 వరకు ప్రత్యేక అధికారుల సహాయంతో ఆయా గ్రామాలలో సమస్యలు ముందుగానే గుర్తించి పరిశుభ్రత తో పాటు, నీటి ఎద్దడి లేకుండా వనరులను ఉపయోగించుకునే విదంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఎంపిడిఓ బాలకిషన్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా సానిటేషన్, పరిశుభ్రత, రహదారులు శుభ్రం చేయుట, చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్ కు పంపించి, ప్రభుత్వ భవనాలను శుభ్రం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రఘురాం, ఏపీవో భాస్కర్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికలకు ఏర్పాట్లు చేయాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్**



టైమ్స్ అఫ్ వార్త – ఖమ్మం

రానున్న పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. మంగళవారం కలెక్టర్ పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలను సందర్శించి, పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు చేపట్టాల్సిన ఏర్పాట్ల గురించి పరిశీలించారు. సెగ్మెంట్ల వారిగా రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ రూం ల ఏర్పాటు గురించి అధికారులకు, కలెక్టర్ సూచనలు ఇచ్చారు. భద్రతా పరంగా అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారిణి సుమ, ఖమ్మం రూరల్ తహసీల్దార్ రామకృష్ణ, ఆర్ అండ్ బి ఏఇఇ విశ్వనాథ్, కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. కృష్ణమూర్తి, అధికారులు, తదితరులు ఉన్నారు.

TIMES OF VARTHA (07-02-24)ffR_times of varha main (13-2).qxd 2/7/2024 6:39 AM Page 3



# కులగణన చేపట్టిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి



**ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి**

**పూర్తి స్థాయిలో రిజర్వేషన్ల అమలుకు బీసీ మేధావులు గళమెత్తాలి**

**అసెంబ్లీలో పూలే విగ్రహం ఏర్పాటుపై ఏప్రిల్ 11లోగా ప్రభుత్వం సానుకూల ప్రకటన చేయాలి**

**వరంగల్ రౌండ్ టేబుల్ సమావేశంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలో కులగణన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో బీసీ డిక్లరేషన్ లో ప్రకటించిన మేరకు 6 నెలల్లో కులగణన చేపట్టడానికి తక్షణమే ప్రక్రియ ప్రారంభించాలని స్పష్టం చేశారు. ఆగమాగం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలనుకుంటే ఊరుకోబోమని హెచ్చరించారు. మంగళవారం వరంగల్ లో బీసీ హక్కుల సాధన కోసం భారత జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ సంయుక్తంగా నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... బిహార్ లో కులగణన చేసినా కోర్టుల్లో ఇబ్బందులు ఎదురయ్యాయని, కర్నాటకలో కాంగ్రెస్ పార్టీ కులగణన చేస్తామని హామీ ఇచ్చి చేయలేదని గుర్తు చేశారు. ఈ పరిస్థితుల్లో తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం దీనిపై స్పష్టమైన కార్యాచరణను ప్రకటించాలని, అధికారంలోకి వచ్చి రెండు నెలలు గడిచినా ముందడుగు వేయలేదని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే కొత్తగా దాదాపు 24 వేల మంది బీసీలు ఎంపీటీసీలు, సర్పంచ్ లు, కౌన్సిలర్లు, కార్పోరేటర్లు, జడ్పీటీసీలు అవుతాయని కాంగ్రెస్ పార్టీ చెప్పిందని గుర్తు చేశారు. ఈ రీత్యా పరిపాలనలో బీసీ భాగస్వామ్యం ఉండాలంటే తక్షణమే జనగణన ప్రక్రియను ప్రారంభించాలని పునరుద్ఘాటించారు. అలాగే, బీసీల సంక్షేమ కోసం ప్రతి ఏటా రూ. 20 వేల కోట్లు బడ్జెట్ కేటాయిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, కాబట్టి ఈ 2024-25 బడ్జెట్ లో ప్రభుత్వం రూ. 20 వేల కోట్లు కేటాయించాలని అన్నారు. ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ సబ్ ప్లాన్ కి చట్టబద్ధత కల్పించాలని, ఎంబీసీల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, జనగామా జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జిల్లాగా నామకరణం చేయాలని అన్నారు. అంతేకాకుండా, అసెంబ్లీ ఆవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, దీనిపై ఏప్రిల్ 11 లోపు ప్రభుత్వం సానుకూల ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఏ రాష్ట్రంలో ఆ రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లు ఇచ్చుకునే సౌలభ్యం కల్పించాలని, తద్వారా జనాభా ఆధారంగా రాష్ట్రాల్లో రిజర్వేషన్లు చేసుకోవచ్చని తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ ప్రతిపాదించారని గుర్తు చేశారు. కానీ కేంద్ర ప్రభుత్వం మాత్రం రిజర్వేషన్లు చేసుకునే అవకాశాన్ని రాష్ట్రాలకు ఇవ్వడం లేదని తప్పుబట్టారు. నిరంతరం సుప్రీం తీర్పును చూపించి కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్ల విషయంలో రాష్ట్రాలకు వెసులుబాటు కల్పించడంలేదని చెప్పారు. మహిళా రిజర్వేషన్లలో ఓబీసీ మహిళలకు కోటా కల్పించాలని డిమాండ్ చేశారు. 2018 నుంచి ఇప్పటి వరకు 4365 మంది సివిల్స్ కు ఎంపికైతే అందులో కేవలం 1195 మాత్రమే బీసీ, ఎస్సీ, ఎస్టీలు ఉన్నాయని లేవనెత్తారు. ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్లు ఉన్నా కూడా కేవలం 15.5 శాతం మందిని మాత్రమే ఎంపిక చేశారని చెప్పారు. ఎస్సీలు 5 శాతం, ఎస్టీలు కేవలం 3 శాతం మాత్రమే ఎంపిక య్యారని వివరించారు. కోల్పోతున్న రిజర్వేషన్లపై ఎవరూ మాట్లా డడం లేదని, కాబట్టి బీసీ మేధావులు ఈ అంశంపై గళ మెత్తాలని పిలుపు నిచ్చారు. హక్కుల కోసం పోరాటం చేయాలంటే... తెలంగాణ ఉద్యమం తరహాలో పోరాటం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఉద్యమాలకు పెట్టింది పేరైన వరంగల్ తెలంగాణ ఉద్యమంలో ముందువరసలో ఉందని గుర్తు చేశారు. భారత జాగృతిగా రూపాంతరం చెందిన తెలంగాణ జాగృతి అనేక సామాజిక అంశాలపై పోరాటాలు చేసిందని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంతోకొట్లాడి బతుకమ్మకు రాష్ట్ర హోదా, నిరాహార దీక్ష చేసి అసెంబ్లీ ఆవరణలో అంబేద్కర్ విగ్రహం సాధించామని, నైపుణ్యాభివృద్ధి శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేసి దాదాపు 20 వేల మంది యువతకు ఉద్యగ కల్పనకు దారిచూపామని, దేశవ్యాప్తంగా మహిళా బిల్లుపై చర్చకు ప్రేరేపించామని వివరించారు. రౌండ్ టేబుల్ సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, బీఆర్ఎస్ నాయకులు వీ. ప్రకాశ్, సుందర్ రాజు యాదవ్, యునైటెడ్ పూలే ఫ్రంట్ కన్వీనర్ గట్టు రామచందర్ రావు, భారత జాగృతి రాష్ట్ర నాయకుడు దాస్యం విజయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన కలెక్టర్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మంగళవారం సందర్శించారు.త్వరలో జరగనున్న పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ఈవీఎం గోడౌన్ లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ఫస్ట్ లెవెల్ చెకింగ్ (ఎఫ్.ఎల్.సి) నిర్వహిస్తున్న విషయం విదితమే. ఈ మేరకు కలెక్టర్ వరుసగా రెండవ రోజైన మంగళవారం సైతం ఈవీఎం గోడౌన్ ను సందర్శించి బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వి.వి.ప్యాట్ల పనితీరు పరిశీలన కోసం ఈ.సీ.ఐ.ఎల్ ఇంజినీర్లు నిర్వహిస్తున్న ఎఫ్.ఎల్.సి ప్రక్రియను నిశితంగా పర్యవేక్షణ జరిపారు.ఎన్నికల సంఘం నిబంధనలు తు.చ తప్పకుండా పాటించాలని,ఈవీఎంలు,బ్యాలెట్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ పి. యాదిరెడ్డి,ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్,సాత్విక్,సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

## పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలి



టైమ్స్ ఆఫ్ వార్తబాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం బుధవారం రోజున సోమేశ్వర్ చౌరస్తాలోని ఎస్ఎంబి ఫంక్షన్ హాల్ లో నిర్వహించే సమావేశానికి మాజీ స్పీకర్ ,ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలకు దిశా, నిర్దేశం చేయనున్నారు. నాయకులు, కార్యకర్తలు, సకాలంలో విచ్చేసి సమావేశం విజయవంతం చేయాలని వ్యక్తిగత సహాయకులు రెడ్డిపల్లి భగవాన్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## 100 కార్లలో సిద్దిపేట తరలివెళ్లిన మెదక్ కాంగ్రెస్ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త- మెదక్

మెదక్ జిల్లా కేద్రం నుండి మల్కాజ్ గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు కాంగ్రెస్ పార్టీ నాయకుడు తలపెట్టిన ఛలో సిద్దిపేట కార్యక్రమానికి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి 100 వాహనాలలో మంగళవారం బయలు దేరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ నాయకుడు హాఫీస్ ఒద్దిన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్ గౌడ్, అనిల్ కుమార్, రవీందర్, కాంగ్రెస్ పార్టీ నేతలు తదితరలు పాల్గొన్నారు.

## ప్రతి కార్మికుడికి, 26 వేల వేతనం ఇవ్వాలి ఐఎఫ్టియు. డిమాండ్.



టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్.

మాక్లూర్ మండల మాణిక్ బండ చెక్క దగ్గర, మంగళవారం, భారత కార్మిక సంఘాల సమైక్య ఐ ఎఫ్ టు యు జిల్లా సహాయ కార్యదర్శి దుడ్డు గంగాధర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ, ప్రతీ కార్మికులకి కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, ఆయన రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఉపాధి, ఉద్యోగ భద్రత, సోషల్ సెక్యూరిటీ కల్పించాలని, లేబర్ కోడ్స్ ను రద్దు చేసి, పాత పెన్షన్ పునరుద్దించాలని అన్నారు. కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులను క్రమబుద్ధికరించాలని అన్నారు. ఫిబ్రవరి 8 హైదరాబాదులో భారీ ర్యాలీ యుంటుందని,కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని, ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు శివరాజ్, జిల్లా నాయకులు సురేష్, లక్ష్మణ్,సుమన్,తదితరులు పాల్గొన్నారు.

## జిపిఎస్ లో కానిస్టేబుల్ నియామకాల ప్రక్రియను ప్రవేశించిన సీపీ కల్మేశ్వర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో కొనసాగుతున్న కానిస్టేబుల్ అభ్యర్థుల నియామకాల ప్రక్రియను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ పర్యవేక్షించారు. మెడికల్ చెకప్ 2వ రోజు ప్రక్రియలో నిజామాబాద్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కమలేశ్వర్ ప్రక్రియను సందర్శించారు. సంబంధిత వైద్యాధికారులకు సూచనలు అందించారు. మొత్తం 153 మంది హాజరవ్వగా అందులో నుంచి 151 మందికి మెడికల్ చెక్ అప్ నిర్వహించినట్లు జిల్లా ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్ తెలిపారు.

## డిజేబుల్డ్ ఎంప్లాయిస్ అండ్ టీచర్స్ అసోసియేషన్ (డిఈటిఎ) రాష్ట్ర అధ్యక్షుడిగా జంగం శ్రీశైలం

టైమ్స్ ఆఫ్ వార్త హైదరాబాద్ ప్రతినిధి



దివ్యాంగ, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా కామారెడ్డి జిల్లాకు చెందిన ప్రముఖ వ్యాఖ్యాత, కవి, మోటివేటర్, తెలుగు భాషోపాధ్యాయుడు జంగం శ్రీశైలంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం రామంతాపూర్ లోని రాష్ట్ర కార్యాలయంలో జరిగిన ఎన్నికలలో జంగం శ్రీశైలం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సహాయంతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. దివ్యాంగుల బ్యాక్ లాగ్ ఉద్యోగుల భర్తీ కోసం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి నోటిఫికేషన్లు ఇచ్చే విధంగా కృషి చేస్తానని అన్నారు. దివ్యాంగ ఉద్యోగ, ఉపాధ్యాయులందరికీ రాష్ట్రంలో ఉచిత బస్సు ప్రయాణానికి అనుమతి ఇవ్వాలని ఆయన కోరారు.

## ఘనంగా హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన

**భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలి...**



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని చావిడి వద్దగల నడి ఊరు హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు ఈ నెల 29, మార్చి 1,2 తేదీలలో మూడురోజుల పాటు ఘనంగా నిర్వహించనున్నట్లు బోధన్ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు సింగం బాగారెడ్డి యాదవ్, ప్రధాన కార్యదర్శి సూర్య ప్రకాష్ రెడ్డి, కోశాధికారి కొంద్ర వెంకటి కమిటీ సభ్యులు తెలిపారు. మంగళవారం పట్టణంలోని నడి ఊరు హనుమాన్ మందిర ప్రాంగణంలో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. పూర్వం నుండి ఉన్న నడి ఊరు హనుమాన్ ఆలయం శిథిలావస్థకు చేరడంతో గ్రామ అభివృద్ధి కమిటీ తీసుకున్న నిర్ణయం మేరకు ఆలయాన్ని నిర్మూలించి, ఆ స్థలంలోనే వేదపండితుల సూచనల మేరకు శాస్త్రీయంగా నూతన ఆలయాన్ని నిర్మించామని వారు పేర్కొన్నారు. ఆలయ నిర్మాణము పూర్తి కావడంతో ఈ నెల 29, మార్చి 1,2 వ తేదీలలో హనుమాన్ విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమ ముహూర్తము ఖరారు చేసినట్లు తెలిపారు. పెద్ద ఎత్తున పూజలు, యజ్ఞము ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. హనుమాన్ ఆలయ నూతన నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. నడి ఊరు హనుమాన్ ఆలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి భక్తులు, ప్రజలు పెద్ద ఎత్తున రావాలని బోధన్ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు సింగం బాగారెడ్డి యాదవ్ కోరారు.

## ఆశాలకు అంగన్వాడి టీచర్లకు నులి పురుగుల మాత్రలపై అవగాహన



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ అర్బన్ హెల్త్ సెంటర్ లో ఆశా, అంగన్వాడీ టీచర్లకు నులి పురుగుల మాత్రలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నులి పురుగుల మాత్రలు వెయ్యడంతో పిల్లల కడుపులో ఉన్న నులిపురుగులను నివారించబడి, పిల్లల రక్తహీనత కూడా మెరుగు పడుతుందని ఐసీడీఎస్ సీడీపీఓ జానకమ్మ తెలిపారు. నులిపురుగుల డే 12న,19న మా పాపడే ఉంది మాపాప డే అనగా వీలు రిపోర్టు సబ్మిట్ చేసే రోజు. పిల్లలు ఎవరైనా మాత్రలు వేసుకోకుండా ఉంటే మాపాప డే రోజు నులిపురుగుల మాత్రలు వేయడం జరుగుతుందని అన్నారు. ఒకటి, రెండు సంవత్సరాల పిల్లలకు హాఫ్ టాబ్లెట్, రెండు నుండి 19 సంవత్సరాల వరకు ఒక మాత్ర వేయాలని తెలిపారు. అంగన్వాడి స్కూల్లో ఒకరోజు ముందే పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రైవేటు పాఠశాల పిల్లలకు ఆశాలు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ భారత లక్ష్మి, ఐసిడిఎస్ సూపర్వైజర్ రాధిక లు ఉన్నారు.

## చిన్న వయసులోనే అథ్లెటిక్స్ క్రీడను ఎంచుకోవడం గర్వకారణం

**సీనియర్ ఫిజికల్ డైరెక్టర్లు గోపిరెడ్డి, రాము**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

ఆరంభ దశలోనే అథ్లెటిక్ క్రీడాంశాన్ని ఎంచుకోవడం గర్వించదగ్గ విషయమని సీనియర్ ఫిజికల్ డైరెక్టర్లు బద్దం గోపిరెడ్డి, చామకూర రాము అన్నారు.జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అథ్లెటిక్స్ ప్రారంభోత్సవంలో సీనియర్ పీడీలు గోపిరెడ్డి,రాము ముఖ్యఅతిథిగా హాజరై గెలుపొందిన అథ్లెట్స్ ను అభినందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న వయసులోనే అథ్లెటిక్స్ ఎంచుకోవడం ఎంతో గర్వకారణం అని అథ్లెటిక్స్ మదర్ ఆఫ్ ఆల్ గేమ్స్ అని,దీని ద్వారా ఫిజికల్ ఫిట్నెస్ పెరిగి ఇతర ఏ క్రీడలకైనా ఉన్నత స్థాయికి ఎదగడానికి ఉపయోగపడుతుందని తెలియజేశారు.అదేవిధంగా గెలుపొందిన విజేతలకు మెడల్స్,సర్టిఫికెట్స్ బహుకరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో అసో సియేషన్ బాధ్యుడు కపిల్ కుమార్,వ్యాయామ ఉపాధ్యాయులు స్వప్న తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
07-02-2024


## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

### కార్మిక సంఘాల జేఏసీ పిలుపు




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె – గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో ఎన్.ఆర్ భవన్, కోటగల్లిలో సమ్మె పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జేఏసీ సంఘాల బాధ్యులు ఎం. సుధాకర్, వై. ఓమయ్య, నూర్జహాన్, జీ. భూమయ్య, పి. వరదయ్య మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం తొమ్మిదిన్నర సంవత్సరాలుగా దేశ ప్రజలకు, ముఖ్యంగా కార్మిక వర్గానికి చేసిన మేలేమీ లేదన్నారు. ఎన్నోఏళ్లు పోరాడి సాధించుకున్న హక్కులను కూడా కాలరాస్తూ 4 కార్మిక వ్యతిరేక కోడ్ లను తీసుకువచ్చిందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలను అదానీ, అంబానీ లాంటి కార్పొరేట్ కంపెనీలకు అప్పగించిందన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్పొరేట్ – మతతత్వ విధానాలను ప్రతిఘటించాలన్నారు. మోడీ ప్రభుత్వ వైఫల్యాలపై చార్జ్ షీట్ ప్రకటిద్దామన్నారు. ఈ నేపథ్యంలోనే 2024 ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె – గ్రామీణ భారత్ బంద్ కు దేశవ్యాప్త కార్మిక, రైతు సంఘాలు పిలుపునిచ్చాయన్నారు. అందులో భాగంగా ఈనెల 16న నిజామాబాద్ జిల్లా కేంద్రంలో రాజీవ్ గాంధీ ఆడిటోరియం నుంచి ధర్నా చౌక్ వరకు జరిగే భారీ ర్యాలీ, బహిరంగ సభ ఉంటుందన్నారు. ఈ ర్యాలీ బహిరంగ సభలను జిల్లాలోని వేలాది కార్మికులు, రైతులు, రైతు కూలీలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వామపక్ష కార్మిక సంఘాల నాయకులు నర్సింగరావు, శివకుమార్, రాములు, లింగం, శివరాజ్, సురేష్, సాయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిష్టిబొమ్మ దహనం



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో ఎడపల్లి మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకుడు, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్ చిత్రపటం దహనం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అసభ్య పదజాలంలో దూషించడం పై ఆగ్రహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షుడు ఈరంటి లింగం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి చెప్పుల దండ వేసి పార్టీ కార్యాలయం నుండి ఊరేగించి నిజామాబాద్ –బోధన్ రహదారిపై చిత్రపటాన్ని దహనం చేశారు. ఈసందర్భంగా ఈరంటీ లింగం మాట్లాడుతూ. మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి అనే గౌరవం లేకుండా నోటికొచ్చినట్టు మాట్లాడడం ఆయన అవివేకానికి నిదర్శనమని విమర్శించారు. ఇలాంటి పద్దతులు మానకపోతే రాష్ట్రంలో ఎక్కడ కూడా ఆయనను రోడ్డుపై తిరగకుండా చేస్తామని హెచ్చరించారు. అనంతరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అజీజ్,మోహన్,నవీన్,సంజయ్,కామప్ప,త్నాకర్,స్వామిగౌడ్ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు కామారెడ్డి జిల్లా రెజ్లింగ్ బృందం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

తెలంగాణ రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీలకు కామారెడ్డి జిల్లా రెజ్లింగ్ బృందం ఖరారైంది. నిజామాబాద్ జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక డిఎస్ఏ రెస్లింగ్ హాల్లో ఈ ఎంపికలు నిర్వహించారు. కామారెడ్డి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. అండర్ 15, అండర్ 20 వయోపరిమితులలో బాల బాలికలకు వేరువేరుగా ఈ ఎంపికలు నిర్వహించారు. ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్రస్థాయికి పంపనున్నట్లు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అంకోల్ సాయిలు తెలిపారు. ఎంపికైన జిల్లా బృందం వరంగల్ జిల్లాలోని హనుమకొండలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో ప్రాతినిధ్యం వహించనుందని తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన ముగింపు కార్యక్రమానికి నిజామాబాద్ జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు భక్తవత్సలం, నిజామాబాద్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ పి. నర్సింగరావు, ఉపాధ్యక్షుడు రాజ్కుమార్ చుబేదార్ ముఖ్య అతిథులుగా హాజరై ఎంపికైన వారిని అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన వారిలో అండర్ 15 కేటగిరిలో బాలికల విభాగంలో జే. లావణ్య, బాలుర విభాగంలో మణికంఠ, కిరణ్, విక్కీ, ప్రణీత్, మహిపాల్, భాను ప్రసాద్, అండర్ 20 విభాగంలో భూషణం, భాను, విట్టల్, ప్రవీణ్ ఎంపికైన వారిలో ఉన్నారు.

## పంజాగుట్ట ప్రమాదం కేసు

### మాజీ ఎమ్మెల్యే షకీల్పై లుక్ ఔట్ నోటీసులు

హైదరాబాద్,ఫిబ్రవరి6 : పంజాగుట్ట ప్రమాద కేసులో మరో కొత్త ట్విస్ట్ నెలకొంది. ఈ కేసుకు సంబంధించి బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్పై లుక్ అవుట్ నోటీస్ జారీ అయ్యింది. యాక్సిడెంట్ కేసులో తన కుమారుడిని తప్పించడానికి షకీల్ సహకరించిన విషయం తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి మంగళవారం డీసీపీ విజయ్కుమార్ (ఆఅఖ ÷ఎతితీజీబీపజీస) మీడియాతో మాట్లాడుతూ.. ఈ కేసులో రాహిల్తో పాటు షకీల్ కూడా దుబాయ్కు పారిపోయినట్లు తెలిపారు. ఇప్పటికే ఈ కేసులో పంజాగుట్ట ఇన్స్పెక్టర్తో పాటు బోధన్ ఇన్స్పెక్టర్ను కూడా అరెస్ట్ చేసినట్లు చెప్పారు. నిందితుడికి పోలీసులు సహకరించినట్లు ఆధారాలు ఉన్నాయన్నారు. ఈ కేసులో మొత్తం 16 మందిపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు.

# నిజాం చక్కర కర్మాగారం పునరుద్ధరిస్తాం...

### బోధన్ లో నర్సింగ్ కళాశాల ఏర్పాటు..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ పట్టణంలోని శక్కర్ నగర్ లో గల నిజాం చక్కర కర్మాగారం పునరుద్దరించేందుకు తగు చర్యలు చేపడుతున్నట్లు, బోధన్ లో నర్సింగ్ కళాశాల ఏర్పాటుకు ఐదు ఎకరాల స్థలం పరిశీలిస్తున్నట్లు మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని నీటి పారుదల శాఖ అతిధి గృహంలో ఆర్డీవో రాజాగౌడ్ తో కలిసి మున్సిపల్, నీటి పారుదల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. పట్టణ వాసులకు తాగు నీటికి ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపల్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని, రైతులకు సాగునీరు అందేలా చూడాలని నీటి పారుదల శాఖ అధికారులకు ఆదేశించినట్లు పేర్కొన్నారు. శక్కర్ నగర్ లోని నిజాం చక్కర కర్మాగారం పునరుద్దరణకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో 400 మంది విద్యార్థులు చదువుకునేలా ఇప్పటి నుండే ప్రణాళికలు రూపొందించుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాలలో మరుగుదొడ్ల ఏర్పాటుకు, ఇతర అభివృద్ధి పనులకు కోటిన్నర రూపాయలు నిధులు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, డీసీసీ డెలిగేట్ గంగాశంకర్, పట్టణ అధ్యక్షుడు పాషా, మున్సిపల్ కౌన్సిలర్లు తూము శరత్ రెడ్డి, ఇమ్రాన్, నాయకులు నవీన్ తదితరులు ఉన్నారు.

## ఏఐటియుసి ఆధ్వర్యంలో మార్కెట్ యార్డ్ జెడికి వినతి పత్రం అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ సందర్శనకు వచ్చిన వ్యవసాయ మార్కెట్ జాయింట్ డైరెక్టర్ హైదరాబాద్ కు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గాంధీ గంజిలో రిటైల్ కూరగాయల వర్తకుల సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య మాట్లాడుతూ నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డు పరిధిలోగల గాంధీ గంజ్ కూరగాయల మార్కెట్లో రిటైల్ కూరగాయల వర్తకులు గత 23 సంవత్సరాలుగా వ్యవసాయ మార్కెట్ యార్డ్ ద్వారా లైసెన్సులు పొంది రిటైల్ పద్ధతిలో కూరగాయల అమ్ముతూ జీవనం కొనసాగిస్తున్నారని, గత ప్రభుత్వం రిటైల్ వారి లైసెన్సులు రెన్యువల్ చేయకపోవడంతో వారంతా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, లైసెన్సుల స్థానంలో గతంలో వారి కేటాయించిన అడ్డాలను రెన్యువల్ చేస్తూ వారి దగ్గర కనీస అద్దె వసూలుకు గత ప్రభుత్వం పూనుకుందని అన్నారు. అద్దే చెల్లించడానికి నిజాంబాద్ రిటైల్ వార్తకులు సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. కానీ ప్రభుత్వం మార్కెటింగ్ శాఖ ఆ పద్ధతిలో కాకుండా నిజాంబాద్ కు సంబంధించి వ్యాపార కోణంలో ఆలోచన చేస్తూ బంగారు వర్తకులకు వీరికి కేటాయించిన స్థలాలను అప్పజెప్పటాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డుల ద్వారా వందల కోట్ల రూపాయలు ప్రభుత్వానికి ఆదాయం వస్తున్న మరింత వ్యాపార కోణంలో ఆలోచించి పేద బలహీన వర్గాలకు సంబంధించిన రిటైల్ వార్తకులను రోడ్డుమీదికి నెట్టి ప్రైవేటు వ్యాపారస్తులకు స్థలాలను అప్పజెప్పడానికి ఉపసంహరించుకొని వీరికి కనీస అద్దెకు ఇవ్వాలని కోరుతున్నామన్నారు. పై సమస్యలపై జాయింట్ డైరెక్టర్ సానుకూలంగా స్పందించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జై భవాని రిటైల్ కూరగాయల వర్తకుల సంఘం (ఏఐటీయూసీ) అధ్యక్షుడు లింగం, ప్రధాన కార్యదర్శి కండ్లకోయ గంగ ప్రసాద్,కోశాధికారి సాయిలు,నాయకులు సత్యనారాయణ,సలీం తదితరులు పాల్గొన్నారు.

# అంకితభావ సేవలతోనే రాష్ట్రస్థాయిలో ప్రత్యేక గుర్తింపు

### ఏప్రిల్ నెలలో స్నేహ సొసైటీ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు

### స్నేహ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ మహిపాల్

### నిర్వాహకులు డాక్టర్ సూరీ సిద్ధయ్య, జ్యోతి దంపతులకు ఘన సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



దివ్యాంగుల కోసం నిర్విరామంగా సేవలందిస్తున్న స్నేహ సొసైటీ సేవలను అంకితభావంతో నిర్వర్తించడంతోనే రాష్ట్రస్థాయిలో ప్రత్యేక గుర్తింపు లభించిందని స్నేహ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ మహిపాల్ అన్నారు. జిల్లా కేంద్రంలోని మారుతి నగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ ప్రధాన కార్యాలయంలో ప్రత్యేక సాధారణ సభ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ మహిపాల్ మాట్లాడుతూ ప్రధానంగా దివ్యాంగుల సంక్షేమం, హెచ్ఐవి నివారణ, హింసకు గురైన మహిళల సంక్షేమం లాంటి అంశాలలో స్నేహ సొసైటీ అందిస్తున్న సేవలు సమాజానికి ఎంతో ప్రయోజనకరంగా ఉన్నాయన్నారు. ఏ సంస్థ అయినా విజయవంతంగా నిర్వహించబడాలంటే ఆర్థిక వనరులు పుష్కలంగా ఉండాలని అందరి సహాయ సహకారాలతో స్నేహ సొసైటీ కార్యక్రమాలు కు సహాయాన్ని అందించాలని కోరారు. స్నేహ సొసైటీ నిర్వాహకులు డాక్టర్ సూరి సిద్దయ్య, జ్యోతి దంపతులను వారి సేవలను కొనియాడుతూ ఘనంగా సన్మానించారు. అదేవిధంగా స్నేహ సొసైటీ మేనేజ్మెంట్ కమిటీలోకి నూతనంగా వచ్చిన సభ్యులను ఆయన అభినందించారు. అదేవిధంగా దీర్ఘకాలంగా కోశాధికారిగా పనిచేసే తీవ్ర అస్వస్థతకు గురైన గంగాధర్ కు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అయితే సమాజంలో, సమాజ సేవలో ప్రత్యేక గుర్తింపు పొందిన ఈ సంస్థ ఏప్రిల్ నెలలో స్నేహ సొసైటీ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా స్నేహ సొసైటీ 2024 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు డాక్టర్ సవితా రాణి, కార్యదర్శి ఎస్. సిద్ధయ్య, సంయుక్త కార్యదర్శి షేర్ల దయానంద్, కోశాధికారి శివప్రసన్న, కార్యవర్గ సభ్యులు వీరేశం, సుధాకర్, రమణారెడ్డి, మాజీ సభ్యులు సోమేశ్వరులు, ప్రిన్సిపల్ ఎస్. జ్యోతి, ఉమా, వైస్ ప్రిన్సిపల్ రాజేశ్వరి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీలను నెరవేర్చని సందర్భంలో ఎందుకు మాట్లాడలేదు

### బాల్క సుమన్ ను బాయ్ బాయ్ నిలదీసిన

### కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు

### కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో బాల్క సుమన్ దిష్టిబొమ్మ దగ్ధం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో బాల్క సుమన్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై బల్క సుమన్ చేసిన అనుచిత వాక్యాలను ఖండిస్తూ నిజామాబాద్ కాంగ్రెస్ భవన్ లో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఇరంటి లింగం, ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు వినయ్ కుమార్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్ చౌరస్త వద్ద బాల్క సుమన్ చిత్రపటానికి చెప్పుల దండ వేసి దహనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇరంటి లింగం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిపై బల్క సుమన్ వాక్యాలను ఖండిస్తున్నామని, ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న నాయకుని పై అలాంటి వ్యాఖ్యలు చేయడం బాల్క సుమన్ సిగ్గుమాలిన తనానికి నిదర్శ నమని ఆయన అన్నారు. గతంలో టిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తామని ఇవ్వనప్పుడు,దళితులను ముఖ్యమంత్రి చేస్తామని చేయని సంద ర్భంలో బాల్క సుమన్ ఎందుకు మాట్లాడ లేదని,కేసీఆర్ దగ్గర బానిసగా బల్క సుమన్ వ్యవహ రిస్తున్నాడని ఆయన అన్నారు. టిఆర్ఎస్ నాయకుల మాటలు వారు అధికారం కోల్పోవడం ద్వారా ఏమి చేయాలో తెలియక మాట్లాడుతున్నారని,ప్రజలు తిరస్కరించినప్పటికీ టిఆర్ఎస్ నాయకులకు ఇంకా బుద్ధి రాలేదని,బాల్కా సుమన్ కానీ ఇక ఎవరైనా టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకుల పై గానీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై కాని అనుచిత వాక్యాలు చేస్తే ఊరుకునేది లేదని,రోడ్లపై తరిమి కొడతామని ఇరాంటి లింగం వ్యాఖ్యా నించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ దేగం ప్రమోద్,జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు సంతోష్,నగర ఎస్టీ సెల్ అధ్యక్షుడు సుభాష్ జాదవ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేశ మహేష్, షోబాన్,అవీన్,నర్సింగ్ రావు,మోతే సాయన్న, శశి కుమార్,ఎంబా మోహన్,రాజు పాల్గొన్నారు.

## ప్రజా నేతల పట్ల ఖమ్మం జిల్లా సీపీ సునీల్ దత్ వైఖరిని ఖండించండి

### ప్రజాపంథా నాయకులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి

### సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా డిమాండ్




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాడే సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) పార్టీ రాష్ట్ర నాయకులు ఆవుల అశోక్, సి. వై. పుల్లయ్య, ప్రజా సంఘాల నాయకులు తిమ్మిడి హనుమంతరావు, నునావత్ శీను, గడ్డం లక్ష్మణ్ తదితరులను ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్, రౌడీషీటర్లని దుర్భాషలాడి, వారిపై అక్రమ కేసులు నమోదు చేసి, జైలుకు పంపడాన్ని నిరసిస్తూ ప్రజాపంథా నిజామాబాద్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పూలాంగ్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాపంథా రాష్ట్ర నాయకులు ఎం. నరేందర్, డివిజన్ కార్యదర్శి ఎం. వెంకన్న మాట్లాడుతూ ప్రజాపంథా రాష్ట్ర నాయకులు ఆవుల అశోక్, సీ. వై. పుల్లయ్య నాయకులు తిమ్మిడి హనుమంతరావు, అరుణోదయ గడ్డం లక్ష్మణ్, జీ. అశోక్, నునావత్ శ్రీను లపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ప్రజా నాయకులను నేర ప్రవృత్తి కలిగి ఉన్నారని, రౌడీ షీటర్లని, అమానుష వ్యాఖ్యలను చేసిన ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్, ఐపీఎస్ పై ప్రభుత్వం చర్య తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు. నిత్యం ప్రజా ఉద్యమాలు కార్మిక సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా (మాస్ లైన్) నాయకులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని, ఉద్యమ సమయంలో పెట్టిన కేసులను సాకుగా చూపి రౌడీ షీటర్ కేసులు పెట్టడాన్ని ప్రజలు ప్రజాస్వామిక వాదులు ఖండించాలని, అక్రమ కేసులో జైలుకు పంపించిన వారిని వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాపంథా డివిజన్ సహాయ కార్యదర్శి సిహెచ్ సాయగౌడ్, నగర కార్యదర్శి ఎం. సుధాకర్, పీవోడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కే. సంధ్యారాణి, ఐఎఫ్టియు జిల్లా నాయకులు డి. కిషన్, బి. మురళి, టి. విటల్, డి. కిరణ్, సాయరెడ్డి, పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి కే. గణేష్, నగర అధ్యక్షుడు అషుర్, జిల్లా ఉపాధ్యక్షుడు సాయిబాబ, నాయకులు బి. లింగం, రవి, లలిత, గంగాధర్, సాయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
07-02-2024



## అలీసాగర్ పార్కులో రూర్బన్ అభివృద్ధి పనులను పరిశీలించిన అధికారులు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





రూర్బన్ పథకంలో భాగంగా ఎడపల్లి మండలంలోని అలిసాగర్ పార్కులో చేపట్టిన అభివృద్ధి పనులను మంగళవారం జిల్లా విజిలెన్స్ అధికారులు పరిశీలించారు. ఈమెరకు 73 లక్షల నిధులతో ఉద్యానవనంలో చేపట్టాల్సిన లాన్, రోడ్లు, రైలింగ్, వాటర్ ఫౌంటెన్ తదితర అభివృద్ధి పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా రూర్బన్ విజిలెన్స్ అధికారి నారాయణ మాట్లాడుతూ. రూర్బన్ పథకంలో ఎంపికైన ఎడపల్లి మండలంలో ఈ నిధుల ద్వారా ఆయా గ్రామాల్లో అనేక అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని అందులో భాగంగా అలీసాగర్ పార్కులో అభివృద్ధి పనులకు గాను 73 లక్షలు మంజూరయ్యాయని అన్నారు. ఈక్రమంలో సుమారు 50లక్షల రూపాయల అభివృద్ధి పనులు పూర్తయ్యాయని ఈనిధుల ద్వారా పార్కులో పచ్చగడ్డి లాన్, రోడ్లు, రైలింగ్, వాటర్ ఫౌంటెన్ తదితర పనులను చేపట్టడం జరిగిందని అన్నారు వాటిని తాము పరిశీలించి నివేదికలను జిల్లా కలెక్టర్కు అందజేస్తామన్నారు. అయితే గత రెండు నెలల క్రితం మండలంలో కురిసిన భారీ గాలివానకు ఉద్యాన వనంలో పెద్ద పెద్ద చెట్లు విరిగి పడిపోయి అభివృద్ధి పనులకు ఆటంకం కలిగిందని ప్రస్తుతం కొంతమేర మరమ్మత్తులు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు దీనిపై నివేదిక తయారు చేసి జిల్లా కలెక్టర్కు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అంబుడ్స్ మెన్ అధికారి శ్రీనివాస్ రావు, టూరిస్ట్ ఏఈ సోహెల్, ఎంపీడీఓ గోపాలకృష్ణ, ఏపీఓ శ్రీవాణి, ఉద్యానవనం నిర్వాహకులు విట్టల్ గౌడ్, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## జాన్కంపేట్ లో పర్యటించిన బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





దేశవ్యాప్తంగా బీజేపీ పార్టీ చేపట్టిన గావ్ చలో... ఘర్ చలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఎడపల్లి మండలంలోని జానకంపెట్ గ్రామంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి బీజేపీ శ్రేణులతో కలిసి పర్యటించారు. ఈసందర్భంగా గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని, ప్రభుత్వ పాఠశాలలను, బీడీ కారా□నలు, ఆరోగ్య కేంద్రాన్ని, మహిళా సంఘాలను సందర్శించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అలాగే కేంద్రంలో మోడీ ప్రభుత్వం గత10ఏండ్లుగా చేసిన అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమ పథకాలు ఎలా అమలు జరిగాయో అడిగి తెలుసుకున్నారు. అలాగే గ్రామంలో అయోధ్య రామమందిర నమూనాను అట్టముక్కలతో తయారు చేసిన ఉప్పు నవనీత దంపతులను ఈ సందర్భంగా అభినందించి సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కేంద్రంలో మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు తిరిగి బిజెపి ప్రభుత్వాన్ని బలపరిచే విధంగా ఉన్నాయని దేశంలో సిటిజన్ షిప్ చట్టాన్ని అమెండ్మెంట్ చేయడమే కాకుండా హిందువుల చిరకాల కోరిక అయిన అయోధ్యలో రామ మందిరం నిర్మాణాన్ని చేపట్టి దేశంలో మోడీ ఓ మార్కు సాధించారని అన్నారు దేశంలో గాని రాష్ట్రంలో గాని బిజెపి యేతర ప్రభుత్వాలు, బిజెపి యేతర పార్టీలు సాధ్యం కాని హామీలను గుప్పిస్తూ గద్దెనెక్కడానికి ప్రజలను మభ్యపెడుతున్నాయని కానీ మోడీ హయాంలో బిజెపి ప్రభుత్వం ఎలాంటి తాయిలాలు ప్రకటించడం గాని హామీలు ఇవ్వడం గానీ చేయలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోహన్ రెడ్డి బోధన్ నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్, ఎడపల్లి మండల అధ్యక్షుడు ఇంద్రకరణ్ , జిల్లా నాయకులు ఉప్పు సురేష్, సూర్యనారాయణ, ఎడపల్లి మండల ప్రధాన కార్యదర్శి చిక్కెళ్ళ సృజన్, గెంటె శ్రీనివాస్, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు ఉప్పు గంగాలత, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు విజయ్, మండల ఉప అధ్యక్షులు కొటేష్, ఓబీసీ మోర్చా జిల్లా ఉప అధ్యక్షులు ప్రవీణ్, బీజేవైఎం ఎడపల్లి ప్రధాన కార్యదర్శి మదన్, ఐటీ సోషల్ మీడియా మండల కన్వీనర్ సాయి, ప్రణయ్, అరుణ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ విధులను ప్రత్యేక అధికారులు సమర్థవంతంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం



గ్రామ పంచాయతీ విధులను ప్రత్యేక అధికారులు సమర్థవంతంగా నిర్వహిస్తూ, ప్రజలకు అందే సేవలలో ఇబ్బందులు రాకుండా అప్రమత్తంగా ఉండాలని, నూతన పంచాయతీరాజ్ చట్టం ప్రకారం విధులను ప్రత్యేక అధికారులు కట్టుదిట్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గ్రామ పంచాయతీలకు నియమించిన ప్రత్యేక అధికారులకు, గ్రామ పంచాయతీ విధులు, నూతన పంచాయతీ రాజ్ చట్టం, తదితర అంశాలపై ఏర్పాటుచేసిన శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామాల్లో సర్పంచ్ ల పదవి కాలం ముగిసినందున మళ్ళీ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే వరకు ప్రత్యేక అధికారులతో పాలన సాగించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, గ్రామాలలో మంచి పరిపాలన అందించే అవకాశం మనకు లభించిందని, దానిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులుగా నూతన పంచాయతీరాజ్ చట్టంపై అవగాహన పెంచుకొని విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలని, పంచాయతీ నిధుల వినియోగం, బిల్లుల చెల్లింపు, అభివృద్ధి పనులు, తదితర అంశాలపై అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు. గ్రామసభ, గ్రామ పంచాయతీ తీర్మానాలను స్కాన్ చేసి భద్రపరచాలన్నారు. నేడు గ్రామసభలు నిర్వహించాలని, నేటి నుండి ఈ నెల 15 వరకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టాలని అన్నారు. డ్రై డే కార్యాచరణ చేయాలన్నారు. ఈ నెల 15న ప్రత్యేక గ్రామసభ చేపట్టి, పారిశుద్ధ్య కార్మికుల సన్మానం చేయాలని, యువతను పెద్దఎత్తున భాగస్వామ్యం చేయాలని అన్నారు. ప్రత్యేక అధికారులు ముఖ్యంగా గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ, త్రాగునీటి సరఫరాకు అధిక ప్రాధాన్యత కల్పించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీ లో ప్రస్తుత పారిశుద్ధ్య పరిస్థితిని గమనించాలని, చెత్త సేకరణ, ఇంటి వద్ద తడి, పొడి చెత్త వేరు చేయడం , గ్రామాలలో రోడ్డుపై చెత్త వేయకుండా ఉండడం వంటి వాటిపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. నీటి సరఫరా లీకేజీల లేకుండా చూడాలని, ఓపెన్ బావులను పూడ్చడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామ పంచాయతీలలో ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, పాఠశాలలు, మార్కెట్ లలో ప్రత్యేక శ్రద్ధ వహించి పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాల్లో పచ్చదనం సంరక్షించే దిశగా మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని, అలాగే నర్సరీలను పరిశీలించి అక్కడ ఉన్న మొక్కల సంరక్షణకు అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రజలకు సైతం ప్రత్యేక అధికారుల పాలనలో స్పష్టమైన మార్పు కనిపించాలని, చిరకాలం ప్రజలు గుర్తుంచుకొనేలా సేవలు అందించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, జెడ్పి సిఇఓ అప్పారావు, జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, డిఆర్డీవో విద్యాచందన, డివిజనల్ పంచాయతీ అధికారులు ప్రభాకర్, పుల్లారావు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణ ఔషదం ఇప్పించడంవల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన



టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

తల్లిదండ్రులు తమ పిల్లలకు నులిపురుగుల నివారణ ఔషదం ఇప్పించడంవల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించాలని జిల్లా వ్యాక్సినేషన్ అధికారి సిహెచ్ వెంకటరమణ అన్నారు. ఈ నెల 12న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంను పురస్కరించుకొని పిల్లలందరికి నులిపురుగుల నివారణ ఔషదం అందించడం జరుగుతుందని ఆమె తెలిపారు. మంగళవారం ఖమ్మం నగరం టిటిడిసి సమావేశ మందిరంలో జాతీయ నులిపురుగుల నివారణ ఔషదం పంపిణి పై 20 మండలాలకు చెందిన మండల సమాఖ్య ఆఫీస్ బేరర్స్, గ్రామ దీపికలకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ- సెర్ప్ ఆద్వర్యంలో ఒకరోజు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాక్సినేషన్ అధికారి సి. హెచ్. వెంకట రమణ మాట్లాడుతూ ఫిబ్రవరి 12న జాతీయ నులిపురుగుల నివారణ ఔషదం పంపిణి కార్యక్రమం జరుగుతుందని, దీన్ని ఒకటో సంవత్సరం వయసు నుండి 19 సంవత్సరాల వయసు కలిగిన (బాల బాలికలకు) అందరు తీసుకోవాలన్నారు. ఔషదం అంగన్వాడీ కేంద్రాలలో, పాఠశాలలో, జూనియర్ కాలేజీలలో అందచేస్తారని తెలిపారు. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విద్యాచందన మాట్లాడుతూ అంగన్వాడి, పాఠశాలలు, జూనియర్ కళాశాలలతో పాటు బడి బయట పిల్లల్ని, వలస కుటుంబాలలో ఉన్న పిల్లల్ని గుర్తించి వారికి నులిపురుగుల నివారణ ఔషదం పంపిణి జరిగేల స్వయం సహాయక సభ్యులు కృషి చేయాలని అన్నారు. నులిపురుగుల నివారణ మందులు తీసుకోకపోవడం వలన పోషకాహార లోపం, రక్తహీనత మరియు శారీరక, మానసిక పెరుగుదలలో మందకొడిగా ఉంటారని తెలిపారు. ప్రతి విద్యార్థి నులిపురుగుల నివారణ ఔషదాన్ని తీసుకునేలా చూడాలని ఆమె తెలిపారు. అవగాహన కార్యక్రమంలో అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్(ఐ.బి.), అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ (ఐ.బి.), జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు పాల్గొన్నారు.

## 16 న దేశవ్యాప్త సమ్మె ను జయప్రదం చేయండి

### సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్.



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

కార్మి కుల హక్కులను కాలరాసే విధంగా తీసుకున్న కార్మిక వర్గ వ్యతిరేక నిర్ణ యాలను నిరసిస్తూ ఈ నెల 16న కార్మిక సంఘాల దేశవ్యాప్తంగా జరిపే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ పిలుపునిచ్చారు. మంగళవారం చింతకాని మండల కేంద్రంలోని గంగవరపు విజయ్ కుమార్ భవన్ లో జరిగిన సిపిఐ చింతకాని మండల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పదేళ్లుగా మోడీ ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ఘోరంగా విఫలమైందన్నారు. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు మతాలు, కూలల పేరిట చిచ్చుపెట్టి పదేళ్ల కాలాన్ని నెట్టుకొచ్చారని ఎద్దేవా చేశారు. దేశంలో మత రాజకీయాలకు కాలం చెల్లిందని, ఇంకా అదే తీరులో రాజకీయాలు చేయాలంటే కుదరదన్నారు. తుగ్లక్ పాలనతో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించి అప్పులు పాలు చేసిన కెసిఆర్కు రాష్ట్ర ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని, కేంద్రంలో ఆయినా రాష్ట్రంలో అయినా రాచరికపు నిర్బంధ అహంకారపూరిత పాలన కొనసాగిస్తే ఇటువంటి తీర్పులే వస్తాయన్నారు. ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను అవ లంభిస్తున్న కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి పతనం తప్పదని అన్నారు. మండలంలో పార్టీ, ప్రజా సంఘాల విస్తరణకు, బలోపేతానికి గ్రామశాఖల నుండి శ్రేణులు శ్రమించాలని పిలుపునిచ్చారు. ఈ నెల 16న జరిపే ఖమ్మం జిల్లాబంద్ ను సిపిఐ నాయకులు, కార్యకర్తలు, మిత్రపక్ష పార్టీల నాయకులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, మండల కార్యదర్శి పావులూరి మల్లికార్జునరావు జిల్లా కౌన్సిల్ సభ్యులు పగిడిపల్లి యేసు, కూచిపూడి రవి, రాసాల మోహన్ రావు, అబ్బూరి మహేష్, మండల సహాయ కార్యదర్శి దూసరి గోపి, మండల కార్యవర్గ సభ్యులు వెంకట నర్సయ్య, మార్గం శ్రీను, నక్కనబోయిన కృష్ణ, అమర్లపుడి వెంకన్న , నాయకులు జివిఎస్ఆర్ ఆంజనేయులు, తాళ్ళపల్లి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పరీక్ష పాడ్ల పంపిణి చేసిన మాజీ సర్పంచ్ నారపోగు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

రాబోయే పరీక్షల కాలం ను దృష్టిలో ఉంచుకొని సీతంపేట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు పరీక్ష పాడ్లు మరియు పెన్లను పంపిణి చేసిన మాజీ సర్పంచ్ నారపోగు కొండలరావు. ఈ కార్యక్రమం లో హెచ్ఎం సుజాత, పంచాయతీ కార్యదర్శి రాజేష్, ఉపధ్యాయులు నాగేశ్వరరావు, ఖాదర్ మరియు గ్రామ పెద్దలు ఆవుల బాబు, బూర వీరబాబు, చంద్రకాని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## మంచి ప్లాన్ తో నూతన గ్రంథాలయ భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి

### రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

గ్రంథాలయ భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం మంత్రి గ్రంథాలయ స్థలాన్ని పరిశీలించారు. గ్రంథాలయానికి వచ్చే పాఠకులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. త్వరితగతిన నూతన భవన నిర్మాణానికి మంచి ప్లాన్ తో చర్యలు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కార్పొరేటర్ కమర్తపు మురళి, గ్రంథాలయ కార్యదర్శి మంజువాణి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వాణిజ్య పంటలు ద్వారా రైతులు ఆర్థికాభివృద్ధి చెందాలి

### రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

వాణిజ్య పంటలు పండించి, రైతులు ఆర్థికాభివృద్ధి చెందాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం మంత్రి రఘునాథపాలెం మండలం వి. వెంకటాయపాలెం లో టమాటా పండిస్తున్న రైతు బానోతు కిషోర్ వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించారు. ఎన్ని ఎకరాల్లో టమాటా పండిస్తున్నది, ఎక్కడ మార్కెటింగ్ చేస్తున్నది మంత్రి అడిగి తెలుసుకున్నారు. మూడు ఎకరాల్లో టమాటా పండిస్తున్నట్లు, రేటు బాగుగా ఉందని రైతు ఈ సందర్భంగా మంత్రికి తెలిపారు. మార్కెటింగ్ పకడ్బందీగా చేయాలని, ఒక మార్కెట్ లో ధర తక్కువగా ఉంటే, మరో మార్కెట్ కు వెళ్లాలని మంత్రి సూచించారు. ఎయిర్ కండిషన్ తో టాటా ఏస్ వాహనాలు ఉన్నట్లు, ఇట్టి వాహనాలు సబ్సిడీతో రైతులకు అందజేస్తున్నట్లు, రవాణాకు ఎంతో ఉపయోగంగా వుంటాయని, చాలా రోజులు ఉత్పత్తులు చెడిపోకుండానూ, నాణ్యత తగ్గకుండానూ వుంటాయని అన్నారు. మరింత భూమి ఉంటే రైతులు పామాయిల్ తోటలు వేయాలని ఆయన అన్నారు. బంతి, కూరగాయలు పండిస్తే, తక్కువ పెట్టుబడితో, తక్కువ కాలం అంటే 45 నుండి 60 రోజుల్లోనే దిగుబడి ప్రారంభం అవుతుందని ఆర్థికంగా అభివృద్ధి చెంద వచ్చని, రైతులు వాణిజ్య పంటల వైపు మళ్లాలని, ఈ దిశగా అధికారులు ప్రోత్సాహక చర్యలు చేపట్టాలని మంత్రి అన్నారు.

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కలిసిన ఎంపీటీసీ చంద్ర లక్ష్మీ కిరణ్



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల పరిధిలో చిన్న బీరువల్లి గ్రామ నికి చెందిన ఎంపీటీసీ చంద్ర శ్రీలక్ష్మి , కిరణ్ దంపతులు మంగళవారం తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రిని మర్యాదపూర్వకంగా హైదరాబాదులో మినిస్టర్ కోటర్స్ లో కలిసి పుష్పగుచ్చం ఇచ్చి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. గ్రామానికి సంబంధించిన అభివృద్ధి కార్య క్రమాలను చేయుటకు మీ వంతు సహాయ సహకారాలు అందించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి గ్రామ అభివృద్ధికి కచ్చితంగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
07-02-2024


## ఎమ్మార్పీఎస్ తెలంగాణ తుంగతుర్తి మండల అధ్యక్షులుగా తడక మల్ల వెంకన్న మాదిగ నియామకం



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి

ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ పిలుపుమేరకు తుంగతుర్తి లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది .ఈ సమావేశానికి రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు చింతాబాబు మాదిగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లేటి లక్ష్మణ్ మాదిగ , తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి వంగాల వెంకన్నహాజరై తడక మల్ల వెంకన్నకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ....మేడి పాపన్న నాయకత్వంలో గ్రామ గ్రామాన , మండల కమిటీలు పునర్నిర్మాణ కోసం పాపన్నహానాయకత్వం బలోపేతం చేస్తూ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని కోరారు . ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డిహాడప్పు చెప్పు వృత్తిదారుల కు 5000 పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. ఏబిసిడి వర్గీకరణ సాధన కోసమే మేడి పాపన్నహానాయకత్వం లో మాదిగ లు ఏకమై మరో యుద్ధానికి సిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కనుక జానయ్య మాదిగ ,రాష్ట్ర సీనియర్ నాయకులు మరికంటి అంబేద్కర్ , పడిదెల రవికుమార్ , జిల్లా నాయకులు పోతరాజు వెంకన్నహామాదిగ , తడకమళ్ళ వెంకన్న మాదిగ , కిరణ్ రమేష్ రాంబాబు , బొంకూరి శ్రీనివాస్ , ఆకారపు రాములు , తారకమల్ల సైదులు , రవి , మహేష్ , తడక మల్ల నాగరాజు, తడకమళ్ళ నవీన్హాతదితరులు పాల్గొన్నారు .

## బీసీ కుల గణనకై తెలంగాణ క్యాబినెట్ నిర్ణయం అభినందనీయం

### నెరవేరునున్న అణగారిన వర్గాల ఆకాంక్షలు

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రజక సెల్ కన్వీనర్ తమ్మారపు బ్రహ్మయ్య



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కులగలన చేపట్టడానికి క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం అభినందనీయం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రజక సెల్ కన్వీనర్ తమ్మారపు బ్రహ్మయ్య అన్నారు మంగళవారం నాడు బోనకల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నో ఏండ్లగా ఎదురుచూస్తున్న బీసీ ఎంబీసీ కులాలకు చిరకాల వాంఛన నెరవేరిందని ఆయన అన్నారు తెలంగాణ రాష్ట్రంలో కుల గణన చేపట్టడంలో అణగారిన వర్గాలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ పెరగటంతో పాటు విద్య ఉద్యోగాలు ఆర్థికపరమైన వారి ఆకాంక్షల నెరవేరుతాయని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం అభినందనీయమని తమ్మారపు బ్రహ్మయ్య అన్నారు కుల గణన పూర్తయిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు బీసీ ఎంబీసీలకు సంక్షేమానికై ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకారం బడ్జెట్లో దామాషా ప్రకారం వివిధ కులాలకు ఫెడరేషన్ కు బీసీ ఎంబీసీ కార్పొరేషన్లకు తగిన నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు..

## నులిపురుగుల నివారణపై అవగాహన



టైమ్స్ ఆఫ్ వార్త-జాజిరెడ్డిగూడెం

మండల పరిధిలోని అర్వపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈ నెల 12వ తేదీన నిర్వహించే జాతీయ నులి పురుగులు నివారణ కార్యక్రమం పై మంగళవారం అరోగ్య సిబ్బందికి, ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులకు,ఆశ కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ మణిదీప్ మాట్లాడుతూ 1నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలలో ఎక్కువగా పరాన్న జీవి ద్వారా సంక్రమించే నులి పురుగులు,కోంకి పురుగులు, ఏలిక పాముల నివారణ కోరకు 1నుండి 2సంత్సరాల పిల్లలకు సగం మాత్ర, 2నుండి 19సంవత్సరాల పిల్లలకు అల్బెండ జోల్ 400 మాత్రలు అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలో అంగన్వాడీ కేంద్రంలో ఈ మాత్రలు పంపిణీ నిర్వహిస్తామన్నారు.అలాగే ప్రతి ఒక్కరు వ్యక్తి గత మరియు పరిసరాల పరిశుభ్రత పాటించాలని కోరారు.ఈ నెల 13వ తేదీ నుండి 18వ తేది వరకు 9నెలల నుండి 5 సంవత్సరాల పిల్లలకు విటమిన్ ఏ ' ద్రావణం పిల్లలలో వచ్చే రేచీకటి ని అరికట్టడానికి ఈ ద్రావణం ఎంతో ఉపయోగ పడుతుందని క్రమం తప్పకుండా ప్రతి అరు నెలలకు అందజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ ఎల్.చరణ్ నాయక్,ఎంఎల్ పిలు ఆరోగ్య సిబ్బంది,ఉపాధ్యాయులు,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై రాజ్యాంగ ధర్మాసనం విచారణ

### అన్ని రాష్ట్రాల అభిప్రాయాలు తెలుసుకోనున్న సుప్రీం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి6 : ఎస్సీ వర్గీకరణపై సుప్రీం రాజ్యాంగ ధర్మాసనం విచారణ ప్రారంభమైంది. సీజేఐ డీవై చంద్రచూడ్ నేతృత్వంలో ఎస్సీ వర్గీకరణపై రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటైంది. ఏడుగురు సభ్యులతో ధర్మాసనం ఏర్పాటయ్యింది. రాజ్యాంగ ధర్మాసనం మంగళవారం విచారణ ఆరంభించింది. ఎస్సీ వర్గీకరణపై పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయాలను రాష్ట్ర అడ్వేకేట్ జనరల్ ప్రస్తుతం వివరించారు. విచారణలో భాగంగా అన్ని రాష్ట్రాల అభిప్రాయాలను రాజ్యాంగ ధర్మాసనం తెలుసుకోనుంది. ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు రాజ్యాంగం అనుమతి స్తుందా లేదా అన్నది రాజ్యాంగ ధర్మాసనం తేల్చనుంది. వర్గీకరణకు రాష్ట్ర శాసనసభలు సిద్ధంగా ఉన్నాయా. రిజర్వేషన్లకు సంబంధించి అసమానతలను తొలగించడానికి ప్రభుత్వాలు తీసుకున్న చర్యలేంటి వంటి వివరాలను ధర్మాసనం తెలుసుకోనుంది. గతంలో ఏపీ కల్పించిన వర్గీకరణను సుప్రీంకోర్టు కొట్టివేసిన విషయం విధితమే. అయితే వర్గీకరణకు సంబంధించి రాజ్యాంగ సవరణ చేయాలని ఉషా మెహ్రా కమిషన్ అభిప్రాయపడింది. ఉషా మెహ్రా కమిషన్ సిఫార్సులను కేంద్రం పరిగణనలోకి తీసుకోనుంది. ఎస్సీ వర్గీకరణపై కేంద్రం ఆధ్వర్యంలో కూడా ఇప్పటికే ప్రత్యేక కమిటీ ఏర్పాటైంది. కేబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల కమిటీని కేంద్రం ఏర్పాటు చేసింది. కమిటీలో కేంద్ర హోంశాఖ, న్యాయశాఖ, గిరిజన, సామజిక న్యాయ శాఖల కార్యదర్శులను సభ్యులుగా కేంద్రం నియమించింది.

# అంత్రరాష్ట్ర దొంగలు అరెస్ట్

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం




తల్లాడ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయినా 3న రోజుల్లో కేసును ఛేదించడం జరిగిందని వైరా ఏసీపీ రహామాన్ వెల్లడించారు. ఇట్టి కేసు లోని రాష్ట్రం లో నేరస్థులు గతం లో ఆంధ్రప్రదేశ్ ఒక టీం లాగా ఏర్పడి దొంగతనాలు , దోపిడీలు,మోసాలు చేస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ లో దొంగతనాలు చేసి దొరికిపోతున్నామని ఈ సారి తెలంగాణా రాష్ట్రం దొంగతనం చేయాలనీ ఏడుకొండలు (సాతులూరు గ్రామం, నాదెండ్ల మండలం,పల్నాడు జిల్లా), బిట్రా హనుమంత రావు ( సత్తెనపల్లి గ్రామం, పల్నాడు జిల్లా ), బండారి నాగేశ్వర్ రావు (సాతులూరు గ్రామం, నాదెండ్ల మండలం , పల్నాడు జిల్లా) , అచ్చన్న (సాతులూరు గ్రామం, నాదెండ్ల మండలం , పల్నాడు జిల్లా) , శ్రీనివాస రావు నాయక్ ( కొత్త సుగాలి కాలనీ సత్తెనపల్లి గ్రామం మండలం, పల్నాడు జిల్లా), తిరుపతి రావు ( సాతులూరు గ్రామం నాదెండ్ల మండలం పల్నాడు జిల్లా) లు మొత్తం 6 మంది కలిసి ప్లాన్ చేసుకొని , దూరం వెళ్లి దొంగతనాలు చేయాలంటే ఒక కార్ అవసరం అని సత్తేనపల్లి లో శ్రీ ఉమా మహేశ్వర ఆటో కన్సల్టెన్సీ ద్వారా ఒక టాటా సుమో గోల్డ్ కార్ నెంబర్ 1659 ని కొన్నారు. ఆ తరువాత 2 వ తేదీ న అందరు కలుసుకొని టాటా సుమోలో సత్తెనపల్లి నుండి బయలు దేరి తెలంగాణ లోని వైరా కి మధ్యాహ్నం 2.30 గంటలకి వచ్చారు. వైరా బస్టాండ్ వద్దకు రాగానే బస్టాండ్ కి ఎదురుగ అక్కడ ఒక హోటల్ ముందు ముసలి వాళ్ళు భార్య భర్తలను గమనించి ఆడ మనిషి మేడలో బంగారము కూడా ఉందని గుర్తించి, వాళ్ళను ట్రాప్ చేసి ఏడుకొండలు మరియు శ్రీనివాస రావు నాయక్ లు కార్ దిగి బస్సు స్టాండ్ లోకి వెళ్లి ఫ్లాట్ ఫారం మీద బస్సు కోసం ఎదురు చూస్తున్న ముసలివాళ్ళతో మాటలు కలిపి మేము కూడా ఫ్రీ గానే సీఆర్ లో తీసుకెళతాం అని మాయమాటలు చెప్పి వారిద్దరిని బస్టాండ్ నుండి బయటికి తీసుకొచ్చి ,అప్పటికే బస్టాండ్ బయట రోడ్డు మీద సుమో రెడీ గ పెట్టి ఉండగా బాధితుడి (కేతా నాయక్) ని కార్ మధ్య సీట్ లో కూర్చోబెట్టి ఒక పక్క అచ్చన్న మరోపక్క ఏడుకొండలు కూర్చున్నారు. ముందు సీట్ లో బాధితుడి భార్య ను కూర్చో బెట్టినారు. డ్రైవర్గా నాగేశ్వర్ రావు, వేనకాల సీట్ లో శ్రీనివాస్ రావు నాయక్ నాయక్ మరియు తిరుపతి రావు లు కూర్చున్నారు. కారులోని ముందు రెండు సీట్ ల మధ్య లో ఏర్పాటు చేసుకున్న ఒక చెక్క పై హనుమంత రావు కూర్చొనివుండగా అక్కడి నుండి బయలు దేరి వైరా టౌన్ దాటినాక హనుమంత రావు మూడు ముక్కలాట(మూడు బిళ్ళలు ఆట ) మొదలుపెట్టినాడు. మొదట 50 రూపాయలు పెట్టి , ముసలాయనతో కూడా 50 పెట్టు ఆటలో గెలిస్తే బాగా డబ్బులు వస్తాయని నమ్మించి పెట్టించారు. ప్లాన్ ప్రకారం ముందు ముసలాయనకి గెలిచినట్లు డబ్బులు బాగా ఇచ్చారు. కొద్దీ సేపటికి అయన దగ్గర ఉన్న మొత్తం 5 వేల రూపాయలు పెట్టించి కొట్టేసినారు. మొత్తము 5 వేల 50 రూపాయలు తీసుకున్నాక నీ భార్య మెడలో ఉన్న బంగారు గొలుసు తీసి ఆటలో పెట్టు అని గట్టిగ బెదిరించగా ఆడమనిషి మెడలో ఉన్న బంగారు నాన్ తాడు తీసి ఇచ్చినది. వెంటనే నువ్వు ఓడిపోయావు అని చెప్పి బంగారము మరియు డబ్బులు తీసుకున్నారు. తల్లాడ ఊరు దాటి వెళ్తుండగా ఇది మా రూట్ కాదు, ఎక్కడికి తీసుకెళ్తున్నారని అడుగుతుంటే అరిస్తే మిమ్మల్ని కొట్టి చంపి పడేసి పోతామని అందరు కలిసి బెదిరించి సుమారు 3 గంటల సమయము లో తల్లాడ ఊరు దాటాక రోడ్డు మీద బాధితులను ఇద్దరినీ బెదిరించి కార్ నుండి బయటికి నెట్టి వేసి పారిపోయినారు. కొట్టేసిన 5,050 రూపాయలు అందరం కలిసి ఖర్చు పెట్టుకున్నారు .బంగారు నాన్ త్రాడు వీలు చూసి ఎవరికైనా అమ్మి ఎవరి వాటా వారు తీసుకోవాలని అనుకున్నారు . ఆ క్రమంలోనే మళ్లి తెలంగాణాకు వచ్చి ఖమ్మం జిల్లాలో మరల దొంగతనము చేసి గోల్డ్ కూడా అక్కడే అమ్మేసుకోని వద్దాం అనుకోని వస్తుండగా ఈ రోజు ( 06. 02. 2024) ఉదయం నమ్మదగిన సమాచారం మేరకు చింతకాని మండలం ల పరిధి లోని జగన్నాధపురం %శ% రోడ్ వద్ద ఐదుగురు నేరస్థులను పట్టుకోవడం జరిగింది. వారి వద్ద నుండి 3 తులాల బంగారు నాన్ త్రాడు(%ఃశీతీప్ర% 1,20,000), 3 బిళ్ళలు (ఆట బిళ్ళలు), రెండు సెల్ ఫోన్లు, ఒక %ూూూ ూఖమీ +ూణ చీశీ.ఞూ 07 ుఎ% 1659 గల కార్ ను సీజ్ చేయడం జరిందని ఏసీపీ రహమాన్ తెలిపారు. బండారి తిరుపతి రావు (నేరస్థుడు) పరారీలో ఉన్నాడు. ఈ కేసును ప్రతిస్తామకంగా తీసుకున్న పోలీస్, సీపీ ఆదేశాలతో వైరా ఏసీపీ ఆధ్వర్యంలో వైరా సిఐ, వైరా , తల్లాడ యస్ ఐ లతో 3 బృందాలను ఏర్పాటు చేసి కేసును ఛేదించడం జరిగింది . ఇందులో పాల్గొన్న అందరిని అభినందించారు.

## వేసవిలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

### రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానీయా

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం





వేసవిలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానీయా అన్నారు. మంగళవారం కూసుమంచి మండలం జీళ్ళచేరువు వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ వద్ద జిల్లా కలెక్టర్ వి పి. గౌతమ్, మిషన్ భగీరథ ఇఎన్సి జి. కృపాకర్ రెడ్డి లతో కలిసి ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల మిషన్ భగీరథ అధికారులతో త్రాగునీటి సరఫరాపై సమీక్ష నిర్వహించారు. జిల్లాల వారిగా కుటుంబాలు, జనాభా, నల్లా కనెక్షన్లు, గ్రిడ్ నుండి నీటి సరఫరా, రోజువారి నీటి డిమాండ్ తదితర అంశాసలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే మూడు నెలలు చాలా కీలకమని, నీటి సరఫరాలో లోటుపాట్లు ఉంటే సరిదిద్దుకొని, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో 957 గ్రామీణ ఆవాసాలకు గాను 283368 ఇండ్లకు, నల్లా కనెక్షన్లు ఉన్నట్లు, సూర్యాపేట జిల్లాలో 817 గ్రామీణ ఆవాసాలకు గాను 241129 ఇండ్లకు నల్లా కనెక్షన్లు, మహబూబాబాద్ జిల్లాలో 1350 గ్రామీణ ఆవాసాలకు గాను 179517 నల్లా కనెక్షన్లు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 1516 గ్రామీణ ఆవాసాలకు గాను 239997 నల్లా కనెక్షన్లు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఆయన అన్నారు. జల్ జీవన్ మిషన్ కు సంబంధించి నిధులు వస్తాయని, ఎక్కడైనా త్రాగునీటి సంబంధ పనులు ఉంటే పూర్తిచేయాలని అన్నారు. గత అనుభవాల దృష్ట్యా ఏ ఏ గ్రామాల్లో త్రాగునీటి ఇబ్బందులు వస్తాయో, అట్టి గ్రామాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ మూడు నెలలు నిధులు త్రాగునీటికే వినియోగించాలని ఆయన తెలిపారు. ప్రభుత్వం నియోజకవర్గానికి 10 కోట్ల చొప్పున ప్రత్యేక నిధులు కేటాయించినట్లు, అట్టి నిధులతో 10 శాతం త్రాగునీటి కోసం వెచ్చించాలన్నారు. అధికారులు అందుబాటులో ఉండాలని, సమస్యలు వస్తే వెంటనే పరిష్కరించాలన్నారు. మండలానికి ఒక ఏఇ ఉండాలని, సమస్యాత్మక మండలాల్లో అవసరమైతే ఇద్దరిని నియమించాలని ఆయన తెలిపారు. జనాభా ను బట్టి, ఎంత మేర నీటి సరఫరా జరుగుతుంది, సరఫరా అయిన నీరు అన్ని ప్రాంతాలకు అందుతుందా, అందని ప్రాంతాలకు త్రాగునీటి సరఫరాకై ఏ చర్యలు తీసుకోవాలి కార్యాచరణ చేయాలన్నారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ మిషన్ భగీరథ ఏఇ వారి వారి కార్యస్థానాల్లో అందుబాటులో ఉండాలన్నారు. మిషన్ భగీరథ నుండి నీటి సరఫరా లేని ప్రాంతాలకు స్థానిక వనరులు, బావులు, బోర్ల ద్వారా నీటి సరఫరా కు చర్యలు చేపట్టాలన్నారు. వేసవిలో త్రాగునీటి ఎద్దడి కలగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్షలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, మిషన్ భగీరథ సిఇలు కె. శ్రీనివాస్, జి. చెంబాస్, లలిత, ఎస్ఇ లు సదాశివకుమార్, రాములు, ఇఇ లు వాణిశ్రీ, పుష్పలత, నరేందర్, కృష్ణారెడ్డి, శ్రీనివాస్, వంశీ, అరుణ్ కుమార్, అధికారులు పాల్గొన్నారు.

## ప్రజల భాగస్వామ్యంతోనే ఉత్తమ గ్రామంగా తీర్చిదిద్దా

### మహిళా సంఘాల సహకారం మరువలేనిది

### ఆత్మీయ వీడ్కోలు సభలో మాజీ సర్పంచ్ మంద సతీష్

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:



ప్రజల సంపూర్ణ భాగస్వామ్యంతోనే కడారిగూడెం గ్రామానికి జాతీయస్థాయి అవార్డులు దక్కాయని, అందుకు గ్రామ ప్రజలకు, మహిళా సంఘాల ప్రతినిధులకు జీవితాంతం రుణపడి ఉంటానని తాజా మాజీ సర్పంచ్ మంద సతీష్ అన్నారు. మంగళవారం మండలంలోని కడారిగూడెంలో వ్యవసాయ అధికారి రామ్ నరసయ్య గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఏర్పాటు చేసిన జి.పి. పాలకవర్గం ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో సర్పంచ్ సతీష్ తో పాటు గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులను వివిధ శాఖల అధికారులు సిబ్బంది ప్రజలు పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించి మెమొంటోలను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రత్యేక అధికారి ఏవో రామ నరసయ్య, డిఆర్డిఏ సెర్ప్ సిసి గోలి కొమురయ్యలు మాట్లాడుతూ సర్పంచ్ సతీష్ 2019 నుండి 2024 వరకు గ్రామ అభివృద్దే ధ్యేయంగా నిరంతరం శ్రమించి కడారి గూడెం గ్రామానికి జిల్లా, రాష్ట్ర జాతీయస్థాయిలో తగిన గుర్తింపు తీసుకురావడానికి చేసిన కృషి అభినందనీయమని ఆయన చేసిన సేవలను కొనియాడారు. సతీష్ మాట్లాడుతూ... పదవి విరమణ కేవలం పదవికేనని, జీవితకాలం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించడానికి కృషి చేస్తానన్నారు. ఈ సమావేశంలో పంచాయతీ వార్డు సభ్యులు కో ఆప్షన్ మెంబర్లు, కార్యదర్శి ఇనుగాల రాజు, సిసి గోలి కొమరయ్య, గాదె మాధవి, పింగిలి విజయలక్ష్మి, కుందూరు మహేందర్ రెడ్డి, జిల్లా సమైక్య మాజీ అధ్యక్షురాలు చెన్న సమ్మక్క, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూపాల్, వివో అధ్యక్షురాలు పద్మ దేవరాణి, రాధిక, ఎస్ఎంసి చైర్మన్ మంద కుమార్, వివోఏ గాదెహైమా, అంగన్వాడి ఆశా కార్యకర్తలు భాగ్య, సంధ్య, ఇల్లంద కారోబార్ లేదెళ్ల రాజు, బిజెపి నాయకులు గ్రామ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హైదరాబాద్లో భారీగా డ్రగ్స్ పట్టివేత

హైదరాబాద్,ఫిబ్రవరి6 : హైదరాబాద్లో మరోసారి పెద్దమొత్తంలో డ్రగ్స్ పట్టుబడ్డాయి. పంజాగుట్టలో డ్రగ్స్ విక్రయిస్తున్న నైజీరియన్ను నార్కొటిక్స్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి నుంచి పెద్దమొత్తంలో హెరాయిన్, కొకైన్ను స్వాధీనం చేసుకున్నారు. గోవా కేంద్రంగా డ్రగ్స్ విక్రయిస్తున్న నైజీరియన్ దేశస్థుడు స్టాన్లీని ఎర్రమంజిల్ మెట్రో స్టేషన్ వద్ద అరెస్టు చేసినట్లు వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్ తెలిపారు. దేశవ్యాప్తంగా అతడి వద్ద చాలా మంది డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు గుర్తించామన్నారు. అతని వద్ద లభించిన కోట్ల విలువైన డ్రగ్స్, తొమ్మిది మొబైల్ ఫోన్లను సీజ్ చేశామని వెల్లడించారు. 2015లో కూడా నార్కోటిక్స్ బ్యూరో అధికారులకు పట్టుబడ్డాడని చెప్పారు.

TIMES OF VARTHA (07-02-24)ffR_times of varha main (13-2).qxd 2/7/2024 6:40 AM Page 7



# బాయ్స్‌హ్యాండ్ బాల్ పోటీలో జెఎన్‌టియూ యూనివర్సిటీ కి రెండవ స్థానం

**క్రీడాకారుల విజయం లో ఫిజికల్ డైరెక్టర్ నల్లగొండ అశోక్ చేసిన కృషి అభినందనీయం : ప్రిన్సిపాల్ డాక్టర్ కే విజయ కుమార్ రెడ్డి**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

హైదరాబాద్‌లోని అనురాగ్ యూనివర్సిటీ లో ఫిబ్రవరి 1వ 3తేదీ నుండి 3వ తేదీ వరకు జరిగిన హ్యాండ్ బాల్ బాయ్స్ పోటీలో జేయన్ టియు హెచ్ యూనివర్సిటీ క్యాంపస్ కాలేజీ క్రీడాకారులకు పోటీలో రెండవ స్థానం లో నిలిచారు. గెలుపొందిన క్రీడాకారులను సెక్రటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ డాక్టర్ దిలీప్ అభినందనలు తెలియ చేశారు. స్పోర్ట్స్ ఫిజికల్ డైరెక్ట్ డాక్టర్ నల్ల గొండ అశోక్ క్రీడాకారులకు మంచి శిక్షణ లొ క్రీడాకారులు పోరాట పటిమతో, ఫైనల్ లొ తృటిలో విజయం చెజారింది. అయినా మంచి పోరాటం తో అన్ని లీగ్ మ్యాచ్ లు గెలిచి ఫైనల్ మ్యాచ్ లొ రెండవ స్థానం లొ నిలిచి, జె ఎన్ టి యూ యూనివర్సిటీ కే పేరు తెచ్చిన, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ నల్లగొండ అశోక్ క్రీడాకారు ల భాద్యతలు మంచి శిక్షణ తో పాటు, క్రమశిక్షణ,అశోక్ చేసిన సేవలు, కృషి మరువలేనిది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ కే విజయ కుమార్ రెడ్డి యూనివర్సిటీ స్పోర్ట్స్ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ నల్లగొండ అశోక్ కు అభినందనలు తెలియ చేశారు...

# ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల పరిధిలోని గోవిందాపురం ఏ గ్రామంలో ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరంలో విజయవంతం అయింది ప్రముఖ కంటి శాస్త్ర చికిత్స నిపుణులు మీనాక్షి కంటి హాస్పిటల్ అధినేత డాక్టర్ కే శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరానికి ఆళ్లపాడు గోవిందపురం గ్రామాలకు చెందిన గ్రామస్తులు కంటి పరీక్షలు చేయించుకనేందుకు మెడికల్ క్యాంపు తరలివచ్చారు ఈ సందర్భంగా సుమారు వందమంది కి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు వారిలో 25 మందికి కంటి ఆపరేషన్ అవసరమని గుర్తించి వారిని ఖమ్మం హాస్పిటల్ కి రిఫర్ చేశారు మరో 40 మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఉద్దేశించి డాక్టర్ శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ , కంటిచూపు మందగించిన కంటిలో ఎలాంటి లోపాలు తలెత్తిన కంటి వైద్యులను సంప్రదించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో కందుల పాపారావు బుంగ రాములు తోటకూర వెంకటేశ్వరరావు , తదితరులు పాల్గొన్నారు

# ప్లాస్టిక్ కవర్లు వాడకం తగ్గించాలి

**పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది**

**చేవెళ్ల మాజీ పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - శేరిలింగంపల్లి



మంగళవారం రోజు కొండాపూర్ లోని మై హెూం మంగళ రోడ్ లో వీధి వ్యాపారులు నిర్వహించే కూరగాయల మార్కెట్ లో ప్రకృతిని సంరక్షించుకోవాలనే సదుద్దేశంతో జ్యూట్ బ్యాగ్ లను లింగంపల్లి కంటేస్టేట్ కార్పొరేటర్ ఎల్లేష్ ,డివిజన్ అధ్యక్షులు ఆంజనేయులు, శ్రీధర్,సీనియర్ నాయకులు రమేష్ , శ్రీశైలం, వర ప్రసాద్ , శ్రీను, రవి గౌడ్ , రాజు , రవి నాయక్ , నరసింహ, బాబు, కుమార్ యాదవ్, అరుణ్ , రాజేష్ , సాగర్ , శ్రీకాంత్, బీజేపీ శ్రేణులతో కలిసి పంపిణీ చేసిన చేవెళ్ల మాజీ పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, శేరిలింగంపల్లి బీజేపీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందనీ ,ప్లాస్టిక్ బ్యాగ్ లను వాడటం తగ్గించి జ్యూట్ బ్యాగ్ లు , కాటన్ బ్యాగ్ లను వాడాలని సూచించారు, దేశం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్ళాలంటే రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ కి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, డివిజన్ నాయకులు, వివిధ మోర్చల నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం కూలిపోతుందన్న విజయసాయి


**హైదరాబాద్‌లో కేసు నమోదు**

హైదరాబాద్,ఫిబ్రవరి6 : జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో ఏపీ ఎంపీ విజయసాయి రెడ్డిపై టీపీసీసీ అధికార ప్రతినిధి కాల్వ సుజాత ఫిర్యాదు చేశారు. తెలంగాణ ప్రభుత్వంపై రాజ్యసభలో విజయసాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలకు గాను.. టీపీసీసీ నేత పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం 3 నెలల్లో కూలిపోతుందంటూ విజయసాయి వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. రాజ్యసభలో ఆన్‌రికార్డ్‌లో ఏపీ ఎంపీ మాట్లాడిన విషయాలపై కాంగ్రెస్ పార్టీ స్పోక్స్ పర్సన్ కాల్వ సుజాత పోలీసులకు కంప్లైంట్ చేశారు. సుజాత మాట్లాడుతూ... బీఆర్ఎస్, వైసీపీ కలిసి తెలంగాణలో ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. ఏపీలో జరిగే ఎన్నికలకు బీఆర్ఎస్ ఫండింగ్ ఇస్తోందని.. ఇద్దరు మధ్య ఉన్న లోపాయకారి ఒప్పందం కారణంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చే కుట్ర జరుగుతోందని తెలిపారు. తెలంగాణలో సుస్థిర పాలన ఉందని.. ప్రభుత్వాన్ని ఎవరూ కూల్చలేరన్నారు. కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో విజయ్ సాయి రెడ్డి లాంటి నాయకుల వాఖ్యలు చెల్లుబాటు కావన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలి

**హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే.జ్యోత్స్న ప్రభ**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:





నాడు వంటింటికే పరిమితమైన మహిళలు నేడు అన్ని రంగాల్లో తమ ప్రతిభను కనబరుస్తూ పురుషులతో సమానంగా తమ సత్తా చాటుతున్నారని,ఇదే ఉత్సాహాన్ని భవిష్యత్తులో కొనసాగిస్తూ మహిళలు తమ ప్రతిభతో సమాజానికి ఆదర్శంగా నిలవాలని హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.జ్యోత్స్న ప్రభ పిలుపునిచ్చారు. హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లీడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్ ఎస్ ఎస్ - 2 మహిళా విభాగం ప్రోగ్రాం అధికారిణి డాక్టర్ జహీదాబేగం పర్యవేక్షణలో మహిళలకు డేటా ప్రోగ్రాం శిక్షణలో భాగంగా పది రోజులు 20 గంటల కార్యక్రమాన్ని నిర్వహించి వారికి తర్ఫీదునిచ్చారు. మహిళలు డేటా ప్రోగ్రాంలో శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని మంగళవారం హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థినిలకు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రిన్సిపాల్ జ్యోత్స్నప్రభ చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లీడ్ ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ సంజీవ్ సహకారంతో మహిళలకు డేటా ప్రోగ్రాం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని,ఈ కార్యక్రమానికి ఎన్ఎస్ఎస్ - 2 మహిళా విభాగం ప్రోగ్రాం అధికారిని డాక్టర్ జహీదాబేగం పర్యవేక్షణలో విద్యార్థినిలు విజయవంతంగా శిక్షణ కార్యక్రమాన్ని ముగించుకొని తన చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందుకోవడం సంతోషంగా ఉందన్నారు.డేటా ప్రోగ్రాంలో శిక్షణ ముగింపు అనంతరం స్వయం ఉపాధి ఉద్యోగ అవకాశాలు మెరుగుపరచుకోవడానికి ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం ఎన్.ఎస్.ఎస్.అధికారిణి డాక్టర్. జహీదాబేగం విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ నేటి మహిళలు పలు రంగాల్లో తమ అద్భుత ప్రతిభను కనబరుస్తూ మహిళా లోకానికి ఆదర్శంగా నిలవాలన్నారు. మహిళలంటే సమాజంలో కొంత చులకన భావం ఉందని ఆ అభిప్రాయాన్ని రూపుమాపి మహిళలు తలచుకుంటే అన్ని రంగాల్లో రాణిస్తారనే సంకేతాన్ని సమాజానికి చాటి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా.బి. రవీందర్,డా. మల్లేశం, డా.ఈ. శంకర్.సునీత,డా. మంజు, హృదయ రాజు, రమాదేవి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# స్థానికులకు ఇబ్బందికరంగా మారిన కూకట్‌పల్లి బాగమిర్‌లోని మెన్స్ హాస్టల్..

**ప్రజల ఆవాసల మధ్య హాస్టల్ ఉండడంతో అనేక ఇబ్బందులు..**

**హాస్టల్ యాజమాన్యం పై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల డిమాండ్..**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్‌పల్లి

కూకట్ పల్లి బాగ్ అమీర్ లోనీ శ్రీ లక్ష్మీ పీజీ ఫర్ మెన్స్ హాస్టల్ కారణంగా స్థానికులు పలు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రజల ఆవాసా ల మధ్యనే, అనుమతికి మించి కట్టిన బిల్డింగ్ లో పార్కింగ్ స్థలం లేకుండా హాస్టల్ నిర్వహిస్తున్నారు. అంతే కాకుండా హాస్టల్లో ఉన్న యువకులు తమ వాహనాలను రోడ్లమీద పెట్టి స్థానిక ప్రజలకు వచ్చే పోయే ఫ్యామిలీ మెంబర్స్ కి ఆడవారికి ఇబ్బంది కలిగిస్తున్నారు. అదే కాకుండా రాత్రి వేళలో మద్యం సేవించి, పక్క బిల్డింగ్ ల పైకి బిల్డింగ్ పైనుంచి కిందికి మందు బాటిల్స్ ను రోడ్డు పైకి విసిరేస్తున్నారు. బిల్డింగ్ ఓనర్ ని పిలిచి హాస్టల్ మేనేజర్ ముందు మాట్లాడుతుంటే స్థానిక గ్రామ పెద్దలపై హాస్టల్ లో ఉంటున్న యువకులు తిరగ బడుతున్నారు. కాబట్టి దీనిపై స్థానిక రాజకీయ నాయకులు, పోలీసు సిబ్బంది, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, దీనికి సంబంధిత జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ మేరకు ఇక్కడ నుండి హాస్టల్ను తీసివేయాలని కోరుతూ అధికారులకు ఫిర్యాదు కూడా చేసినట్లు స్థానికులు తెలియజేశారు...

# మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

ప్రశాంత్ నగర్ 33/11 కె.వి ఎస్ఎస్ నుండి వెలుపడే లెవెన్ కె.వి విష్ణు థియేటర్ ఫీడర్ లో నేడు ఉదయం పదిగంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు రెండు గంటల పాటు లైన్ ఏ బి స్విచ్ ను తెరవడం,11 కె.వి సిరీస్ ఫీడర్లో బ్యాక్ ఫీడింగ్ ఏర్పాటు చేయబడుతుంది తద్వారా ద్వారా డి.టి.ఆర్ ల సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఆటోనగర్ ఏఈ దిలీప్ తెలిపారు.దీని ప్రభావంతో ప్రశాంత్ నగర్ లెవెన్ కె.వి జహంగీర్ నగర్ ఫీడర్, లెవెన్ కె.వి సిరీస్ ఫీడర్ లో బ్యాక్ ఫీడింగ్ ఏర్పాటు చేయడం ద్వారా మధ్యాహ్నం12:30 గంటల నుండి 2:30గంటల వరకు 9 నెంబర్ల డి టి ఆర్ ఎస్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని,11 కె.వి విష్ణు థియేటర్ ఫీడర్ ను విభజించడం ద్వారా నవ్య డెవలపర్ లకు పొడిగింపు కోసం మరమ్మత్తులు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిష్టిబొమ్మ దగ్ధం

**బాల్కసుమన్ వెంటనే ముఖ్యమంత్రి కి క్షమాపణ చెప్పాలి : శేరి సతీష్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిష్టి బొమ్మను కేపిహెచ్బి కాలనీ కాంగ్రెస్ పార్టీ నేతలు మంగళవారం దగ్ధం చేశారు..కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు షేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో కే పి జి కాలనీ టెంపుల్ బస్ స్టాప్ వద్ద బాల్కా సుమన్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు మాట్లాడిన తీరు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేటట్లుగా ఉందనీ ధ్వజమెత్తారు. మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్ సంస్కార హీనంగా, దిగజారి మాట్లాడారని ఒక రాష్ట్ర ముఖ్యమంత్రికి చెప్పు చూపించడం మీ దురహంకారానికి నిలువెత్తు నిదర్శనం అని ఎద్దేవా చేశారు. మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తన స్థాయిని మరిచి ముఖ్యమంత్రినీ విమర్శించడం తగదన్నారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన బాల్కసుమన్ వెంటనే ముఖ్యమంత్రి కి క్షమాపణ చెప్పి, ఆయన మాట్లాడిన మాటలు వెనక్కి తీసుకోవాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి ఎలక్షన్ కోఆర్డినేటర్ జుట్టా సునీల్ యాదవ్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి సిష్టి ఫణీంద్ర కాలనీ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు అరవింద్ రెడ్డి, నాయకులు మల్లి, రాజు, సతీష్, విష్ణు, నితీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా పటిష్టంగా చేపట్టాలి



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

ఓటర్ల జాబితాను అత్యంత జాగ్రతతో ప్రణాళిక బద్దంగా పట్టిష్టంగా చేపట్టాలని ఎన్నికల ఓటర్ల జాబితా పరిశీలకులు బాల మాయా దేవి రెవిన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయం లోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో ఓటర్ల జాబితా పై జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ తో కలిసి రెవెన్యూ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా పరిశీలకులు మాట్లాడుతూ... పటిష్టమైన ఓటర్ల జాబితాకు ప్రణాళిక బద్దంగా పారదర్శకతతో విచారణ చేపట్టి పటిష్టమైన నివేదికను రూపొందించాలన్నారు. తొలగించిన మృతుల ఓట్లు, డబల్ ఎంట్రీ ఓట్ల తొలగింపుకు ఇంటింటి సర్వే చేపట్టడం జరిగిందని , అధికారులు వివరించగా నివేదికలో తప్పనిసరిగా పొందుపరచాలని అనంతరం తొలగింపుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఓటు హక్కు నమోదు చేసుకున్న వారికి ఓటర్ ఫోటో గుర్తింపు (ఏపిక్) కార్డులు అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. 18 సంవత్సరముల కొత్త ఓటర్లను అత్యధికంగా గుర్తిస్తూ నిర్దేశించిన లక్ష్యాల శాతాన్ని అధిగమించాలన్నారు. వంద సంవత్సరములు దాటిన ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయి పర్యవేక్షణలో గుర్తించి నమోదు చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్ మహబూబాబాద్ తొర్రూర్ ఆర్ డి వో లు అలివేలు నరసింహారావు తాసిల్దార్లు ఎన్నికల విభాగం అధికారి పవన్ కుమార్ తదితరులు పాల్గొంటున్నారు

# గ్రామపంచాయతీ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలి

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



గ్రామపంచాయతీ విధులను ప్రత్యేక అధికారులు సమర్ధవంతంగా చేపట్టి ప్రజల మన్నన పొందాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయం సమావేశం మందిరంలో లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారుల శిక్షణ కార్యక్రమం లో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక అధికారులు గ్రామపంచాయతీ విధులను పారదర్శకంగా జవాబుదారీతనంతో సమర్ధవంతంగా నిర్వహిస్తూ ప్రజల మన్నన పొందాలన్నారు. ముందుగా గ్రామపంచాయతీ సిబ్బందిని సమావేశపరిచి కార్యకలాపాలను సిబ్బంది విధులను అడిగి తెలుసుకుంటూ అవగాహన పొందాలన్నారు. ఈనెల 7వ తేదీ నుండి 14వ తేదీ వరకు నిర్వహించే సమ్మర్ స్పెషల్ డ్రైవ్ ను ప్రజల భాగస్వామ్యంతో సమర్ధవంతంగా చేపట్టాలన్నారు. ప్రధానంగా త్రాగునీరు పై దృష్టి పెట్టాలని రోజువారీగా సరఫరా జరగాలన్నారు. అదేవిధంగా తడి చెత్త పొడి చెత్త సేకరణ పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ నిరంతరంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. జనన మరణాలు వివాహ రిజిస్ట్రేషన్లు రిజిస్టర్లలో నమోదు చేస్తూ లేఅవుట్స్ పై ఆన్లైన్ దరఖాస్తులను పర్యవేక్షించాలన్నారు గ్రామపంచాయతీ లలో ప్లాస్టిక్ వస్తువులు కనిపించకుండా సిబ్బందిని అప్రమత్తం చేయాలని విక్రయాలు జరగకుండా తనిఖీలు చేపట్టాలన్నారు. మండల పంచాయతీ అధికారులు ఎంపీడీవో లు సలహాలు సూచనలు తీసుకోవాలన్నారు ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్న వాటిపై దృష్టి పెట్టాలని సిబ్బంది పనితీరు పెంచాలన్నారు. ఈ శిక్షణ తరగతుల కార్యక్రమంలో జడ్పీ సీఈవో రమాదేవి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య పంచాయతీ అధికారి హరిప్రసాద్ ఇతర జిల్లా అధికారులు గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ పట్ల అనుచిత ప్రవర్తన

**మియాపూర్ సిఐపై సిపి వేటు**

హైదరాబాద్,ఫిబ్రవరి6 : ఫిర్యాదు చేసేందుకు వచ్చిన ఓ మహిళతో..అనుచితంగా ప్రర్తించిన మియాపూర్ సీఐపై వేటు పడింది. సీఐ ప్రేమ్ కుమార్‌ను సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి సస్పెండ్ చేశారు. వివరాల్లోకి వెళ్తే..ఓ తగాదా విషయంలో ఫిర్యాదు చేయడానికి వెళ్తే సీఐ దురుసుగా ప్రవర్తించాడని సదరు మహిళ సీపీకి ఫిర్యాదు చేసింది. మహిళ ఫిర్యాదుతో సీపీ అవినాష్ మహంతి విచారణ చేపట్టారు. విచారణలో భాగంగా ఆమె పట్ల సీఐ అమర్యాదగా ప్రవర్తించాడని తేలండతో సస్పెండ్ చేశారు. ప్రజల పట్ల స్నేహపూర్వకంగా మెలగకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

TIMES OF VARTHA (07-02-24)ffR_times of varha main (13-2).qxd 2/7/2024 6:40 AM Page 8



టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
07-02-2024



## బాల్క సుమన్ దిష్టిబొమ్మ దహనం..

**నిరసన లో పాల్గొన్న జీవిఆర్, ఏకాంత్ గౌడ్..**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



రాష్ట్ర ముఖ్యమంత్రి, ఏనుముల రేవంత్ రెడ్డి పై బి ఆర్ ఎస్ మాజీ ఎం ఎల్ ఏ బాల్క సుమన్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్పల్లి సర్కిల్ హైదర్ నగర్ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో బాల్క సుమన్ దిష్టిబొమ్మను ఊరేగించి, దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పై వ్యాఖ్యలు బి ఆర్ ఎస్ నాయకుల దిగజారుడు తనానికి నిదర్శనం, ఇకముందు ఎవరైనా ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే మా ప్రతి కాంగ్రెస్ కార్యకర్తల చెప్పులు వారి నాయకుల మెడలో పడతాయని హెచ్చరించారు, మీడియా లో వచ్చిన వార్తలను సుమోటోగా తీసుకోని పోలీస్ లు కేసు నమోదు చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వర రావు జీవీఆర్ , కూన సత్యం గౌడ్, బసంత్ రాజ్,ఎండి ఫయాజ్, డి .గోపాల్, యాదయ్య, ఏకాంత్ గౌడ్, రాజిరెడ్డి, రాజు, తదితరులు పాల్గొన్నారు...

## జెఎన్‌టియూలో తెలంగాణా స్టేట్ కౌన్సిల్ ఫర్ హైయర్ ఎడ్యుకేషనల్ సమావేశం..

**టిఎస్ ఇఏపీసెట్ ఆన్లైన్ లో పరీక్ష ల కోసం నోటిఫికేషన్ విడుదల..**

**డాక్టర్ దీన్ కుమార్ ఎంసెట్ కన్వీనర్...**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



తెలంగాణా స్టేట్ కౌన్సిల్ ఫర్ హైయర్ ఎడ్యుకేషనల్ టిఎస్ సిహెచ్ఇ మొదటి సమావేశం నిర్వహించడం జరిగింది. డాక్టర్ బి దీన్ కుమార్ కన్వీనర్ టిఎస్ ఇఏ పీసెట్ సమావేశంలో పరీక్షల నిర్వహించడం కోసం తేదీలు ప్రకటించారు. ఈ సమావేశం లో హైయర్ ఎడ్యుకేషనల్ చేర్మెన్, డాక్టర్ లింబాద్రి, యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ కట్టా నర్సింహా రెడ్డి, వైస్ చేర్మెన్ టిఎస్ సిహెచ్ఇ ప్రొఫెసర్ ఎస్ కే మహామూద్,సెక్రటరీ ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్, డా. విజయకుమార్ రెడ్డి, డా. తారా కళ్యాణి తదితరులు టిఎస్ ఇఏ పీసెట్ 24 నిర్వహించే తేదీ లు 21-02- 2024 సెట్ నోటిఫికేషన్ అన్ని ప్రముఖ దిన పత్రిక ల్లో ఇవ్వడం ఆన్లైన్ అప్లి కేషన్ సమర్పించే తేది 26-02- 2024 ఆలస్య రుసుము లేకుండా ఆన్లైన్ లో దరఖాస్తు చేయు తేది 06-04-24 ఇఏపిసెట్ పరీక్ష నిర్వహించు తేది 09-05-24 నుండి 12-05-24 వరకు పరీక్ష లు అన్ని కూడా ఆన్లైన్ లోనే నిర్వహించడం జరుగుతుందిన్నారు. కన్వీనర్ డా.దీన్ కుమార్ తెలియచేశారు. టిఎస్ ఇఏపి సెట్ 24 అర్హత పరీక్ష ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరం సిలబస్ మాత్రమే ఉంటుంది అన్నారు. డా. దీన్‌కుమార్ ఎంసెట్ కన్వీనర్.

## శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం

**హాఫీజ్ పెట్ ఫ్లైఓవర్ నుంచి హుడా కాలనీ వరకు చెప్పటిన మంజీర పైప్ లైన్ పనులు త్వరగా పూర్తి చేయాలి..**

**వి.జగదీశ్వర్ గౌడ్, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్..**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో పెండింగులో ఉన్న మంజీర పైప్ లైన్ పనులను మంజూరు చేయాలని, హాఫీజ్ పెట్ ఫ్లైఓవర్ నుంచి హుడా కాలనీ వరకు మంజీర రోడ్డులో చేప్పట్టిన పైప్ లైన్ పనులను త్వరగా పూర్తి చేయాలని హెచ్.ఎం.డబ్లు.ఎస్.ఎస్.బి ఎం.డి శ్రీ.సుదర్శన్ రెడ్డిని కలిసి వినతిపత్రాన్ని అందించారు. హెచ్.ఎం.డబ్లు.ఎస్.ఎస్. బి, ప్రధాన కార్యాలయం,పంజాగుట్ట. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో, మున్సిపల్ శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు దిశనిర్దేశంలో అభివృద్ధి పనులు పూర్తి స్థాయిలో చేపట్టడం జరుగుతుందని,మంజీర పైప్ లైన్ పనులతో ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపేవిధంగా యుద్ధ ప్రాతిపదికన పనులు చెప్పటడం జరుగుతుంది అన్నారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్.. శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేస్తూ,మౌళికవసతులు కల్పనకు పెద్దపిట వేస్తామని,నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకుండా,ప్రజలకు సౌకర్యవంతమైన,మెరుగైన జీవన విధానాన్ని, సౌకర్యం కల్పించడం కోసం తమ శాయశక్తుల కృషి చేస్తామని తెలిపారు..

## డుమ్మా టీచర్లపై కఠిన చర్యలు: డిఇవో

జనగామ,ఫిబ్రవరి6 : పాఠశాలకు సక్రమంగా రాని టీచర్లపై పూర్తిస్థాయి విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యాశాఖాధికారి హెచ్చరించారు. కొందరు విద్యారంగాన్ని భ్రష్టు పట్టించేలా వ్యవహరించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆశయాన్ని అమలు చేయని వారిపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. సమయపాలన పాటించి విద్యా ర్థులకు నాణ్యమైన చదువు చెప్పి వారి భవిష్యత్తు బంగారుబాట వేయాలని ఆయన సూచిం చారు. కొన్నిచోట్ల పాఠశాలకు రాకున్నా సంతకాలు చేసుకుంటూ వ్యవహారం నడిపిస్తున్నారని పలువురు డిఇవో దృష్టికి తీసుకుని వచ్చారు. పాఠశాలకు రాని వ్యవహారంపై పూర్తి విచారణ జరిపి శాఖా పరంగా చర్యలు తీసుకుంటామన్నారు. సర్కార్ పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేయాలే తప్పా ఇలా హాజరు రిజస్టర్‌లో సీఎల్ అని రాసుకుంటూ ఇష్టారాజ్యంగా విధులకు డుమ్మా కొట్టడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# అమాయక రైతుపై దౌర్జన్యం !

**సాగు చేసే భూమిలో అక్రమంగా మట్టి తోలకం**

**గత ప్రభుత్వం అధికారం అండతో అడ్డు అదుపు లేని అక్రమాలు**

టైమ్స్ ఆఫ్ వార్త - మోతె

కోదాడ మోతె మంగళవారం మండల పరిధిలోని సిరికొండ గ్రామం లోని ఒక పేద రైతు సేద్యం చేసే భూమిలో అక్రమంగా మట్టి తరలించి లక్షలు దండుకొన్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది బాధిత రైతు గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం సిరికొండ గ్రామం లోని చివారు ఈదుల కుంట పరివాకం లోని సుమారు ఇరవై రెండు ఎకరాల భూమి లో సుమారు రెండు వందల మంది నిరుపేదల కుటుంబాలకు చెందిన వారు మూడు తరాలుగా ప్రభుత్వ భూమి ని సాగు చేసుకుంటూజీవనం సాగిస్తున్నరని ప్రతి సంవత్సరం వర్షాలు పడిన సమయంలో నీటి మునక కారణం తో వేసవి కాలంలో వరి పంట సాగుచేస్తున్న మని నీటి పారుదల కోసం బావి లో నీరు నీ తాతల కాలంలో మోట బొక్కెన తో నీటి పారకం చేస్తూ పంటలు పండించినారని మా తండ్రి కరెంట్ మోటార్ తో పంటలు పండించినట్లు తెలిపారు. ప్రస్తుతం భావి లో మోటారు కు పైపులు కూడా ఉన్నాయని చెప్పారు. నేను పొలం చేయకుండా గ్రామానికి యస్సీ కుటుంబాలకు స్మశాన వాటిక ను ఏర్పాటు చేయాలని నా పొలం లో మట్టి తరలించి నాకు ఉన్న కొంత భూమిని లేకుండా చేశారని వాపోతూ తెలిపారు . నాకు అన్యాయం చేయవద్దని వేడుకున్న ఇక్కడ నీకేం ఉందని గ్రామం లో కొంత మంది నాపై దౌర్జన్యం చేసి నన్ను కొట్టి బలవంతంగా మట్టిని తరలించి సుమారుగా మూడు లక్షల వరకు డి యన్ అర్ కంపెనీ వారివద్ద డబ్బులు తీసుకున్నారని చెప్పారు. గ్రామ సర్పంచ్ నుంచి మొదలుకొని యంపిటిసి ఎమ్మెల్యే వరకు అధికారం అండతో అమాయకుడైన నన్ను నీకు





దిక్కున్న చోట చెప్పుకొమ్మంటు నన్ను కొట్టి గాయ పరిచి నాకు అన్నం పెట్టే భూమి నీ కొల్ల గొట్టరని రోదిస్తూ చెప్పారు. ఈ విషయమై గ్రామంలో పెద్దలకు చెప్పినప్పటికీ ఎలాంటి పరిష్కారం కాలేదని అధికారులు నాకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు

## మూసాపెట్ డివిజన్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన..

**బాల్క సుమన్ దిష్టిబొమ్మ దహనం...**

**నిరసన లో పాల్గొన్న బి బ్లాక్ ప్రెసిడెంట్ తూము వేణు, రఘు, సతీష్**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పై బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్ చేసిన అనుచిత వాక్యాలను ఖండిస్తూ మూసాపెట్ డివిజన్ కమిటీ అధ్వర్యంలో బాల్క సుమన్ దిష్టి బొమ్మను ఊరేగించి దహనం చేశారు. ఈ సందర్బంగా కూకట్ పల్లి నియోజకవర్గం బి బ్లాక్ ప్రెసిడెంట్ తూము వేణు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పై బిఆర్ఎస్ నాయకులు దిగజారి, మాట్లాడుతున్నారు. ఎవరైనా ఇలాంటి వాక్యాలు చేస్తే, బిఆర్ఎస్ నాయకుల పద్ధతి మార్చుకోక పొతే, మా ప్రతి కాంగ్రెస్ కార్యకర్తల అగ్రహావేషాలకు గురికాక తప్పదు. మా కార్యకర్తల చెప్పులు వారి నాయకుల మేడలో పడతాయని హెచ్చరించారు ఈ సంఘటన లను పోలీస్ లు సుమాటో గా తీసుకొని కేసు నమోదు చేయాలనీ వారు డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమం లొ బి "బ్లాక్ ప్రెసిడెంట్ తూము వేణు ,కంటేస్టేడ్ కార్పొరేటర్ జి . రాఘవేందర్, డివిజన్ ప్రెసిడెంట్ సతీష్ గౌడ్, మల్లేష్ యాదవ్, జోజమ్మ, నర్సింహ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, శేఖర్ గౌడ్ , నాజిరుద్దిన్, చున్ను పాషా, సచిన్ పటేల్, క్రిమ్మ, జయ, స్వరూప, కలికోట మహేష్, కలికోట బాలరాజు, వినోద్, సుధాకర్ రెడ్డి,మోసిన్ , జకీర్ , ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యూఐ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## బాల్క సుమన్ దిష్టిబొమ్మ దహనం..

టైమ్స్ ఆఫ్ వార్త - శేరిలింగంపల్లి



శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్పల్లి సర్కిల్ హైదర్ నగర్ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి,జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో బాల్క సుమన్ దిష్టిబొమ్మను ఊరేగించి, దహనం చేయడం జరిగింది. మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి పై వ్యాఖ్యలు బి ఆర్ ఎస్ నాయకుల దిగజారుడు తనానికి నిదర్శనం, ఇకముందు ఎవరైనా ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే మా ప్రతి కాంగ్రెస్ కార్యకర్తల చెప్పులు వారి నాయకుల మెడలో పడతాయని హెచ్చరించారు, మీడియా లో వచ్చిన వార్తలను సుమోటోగా తీసుకోని పోలీస్ లు కేసు నమోదు చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వర రావు కూన సత్యం గౌడ్, బసంత్ రాజ్,ఎండి ఫయాజ్, గోపాల్, యాదయ్య , ఏకాంత్ గౌడ్ , రాజిరెడ్డి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు



టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కళ్యాణ లక్ష్మి, షాదిముభారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...వర్ధన్నపేట మండలానికి చెందిన 78 మందికి కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలను కాంగ్రెస్ పార్టీ అందిస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మార్వో విజయసాగర్, జడ్పిటిసి మార్గం బిక్షపతి, వర్ధన్నపేట మండలం కాంగ్రెస్ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, సీనియర్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్, కౌన్సిలర్ సమ్మెట సుధీర్, లబ్దిదారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనాలకు అడ్డాగా మారిన తుంగతుర్తి

**మొన్న స్కూల్లో నిన్న షాపుల్లో, నేడు ఊళ్ళల్లో రేపు మరెక్కడో**

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి





తుంగతుర్తి మండల కేంద్రంలో ప్లాన్ ప్రకారం రెండు నెలలుగా జరుగుతున్న దొంగతనాలకు పోలీసుల దగ్గర సమాధానం లేకపోయింది. ప్రభుత్వ స్కూల్లలో మెయిన్ రోడ్ షాప్ లో తర్వాత ఇళ్లల్లో రేపు ఇంకెక్కడో దొంగతనాలు జరుగుతాయో అని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇది జరిగి వారం క్రితమే నిన్న రాత్రి తూర్పు గూడెం గ్రామంలో వరుసగా ఏడుగురి ఇళ్లల్లో దొంగతనాలు జరిగి బంగారం, వెండి, పైసలు, చోరీకి గురయ్యాయి. అంతర్ రాష్ట్ర దొంగలు దోచుకున్నారు. ఒకేసారి గ్రామంలో దొంగతనాలు జరగడం ఇదే మొదటిసారి అని గ్రామస్తులు గగ్గోలు పెడుతున్నారు. తక్షణమే దొంగతనాలను అరికట్టాలని గ్రామస్తులు పోలీసులకు వినతిపత్రం ఇచ్చి డిమాండ్ చేశారు. రాత్రిపూట తాళాలు వేసిన ఇళ్లకు పథకం ప్రకారం ప్లాన్ వేసి దొంగతనాలు చేస్తున్నారు. ఇకనైనా పోలీసులు రాత్రి పూట పెట్రోలింగ్ నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. పోలీసులు వెంటనే గ్రామానికి చేరుకొని దొంగతనం జరిగిన ఇండ్లకు వెళ్లి వివరాలు తెలుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఏడుకొండలు తెలిపారు.

## సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా స్రవంతి ఏకగ్రీవం

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:



జాతీయ అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు ఎలిగేండ్ల వెంకటేష్ ముదిరాజ్ ఉత్తర్వులు జారీ చేశారు. మంగళవారం సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా స్రవంతిని ఏకగ్రీవంగా ఎన్నికుని, నియామక పత్రాలు అందజేశారు. స్రవంతి మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా నియమించిన జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ కు రాష్ట్ర అధ్యక్షులు ఎలిగేండ్ల వెంకటేష్ ముదిరాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సంస్థ నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి బయటకు తీస్తూ సమాచార హక్కు చట్టం గురించి పౌరులకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు ఆంజనేయులు, భోగం సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**కాజీపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సుజాత**

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:



కాజిపేట్ నేషనల్ రోడ్డు సేఫ్టీ ప్రోగ్రామ్ లో భాగముగా బుదవారం రోడ్డు ప్రమాదాలను నివారించడానికి వరంగల్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా, ఐపీఎస్ ఆదేశాల మేరకు యం.భోజరాజు ఎసిపి, కాజిపేట్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సుజాత, నెహ్రు యువ కేంద్ర వరంగల్ సహకారంతో, ఫాతిమా బస్సు స్టాప్ నుండి మదర్ థెరిసా జంక్షన్ వరకు పింగిలి మహిళా డిగ్రీ గవర్నమెంట్ కాలేజీలలో సుమారుగా 300 మంది విద్యార్థులతో ట్రాఫిక్ అవగాహన ర్యాలీనీ నిర్వహించారు. ఈ సందర్భంగా కే.సుజాత కాజిపేట్ ట్రాఫిక్ సి.ఐ, మాట్లాడుతూ బుల్లెట్ బండికి సౌండ్ వచ్చే సైలెన్సర్ వాడకూడదు అని, షోరూం నుండి వచ్చిన సైలెన్సర్నే వాడాలి అని, అన్ని రకాల వాహనదారులు తప్పకుండ లైసెన్స్ కలిగి ఉండాలని, తమ వాహనాలకు సంభందిచిన అన్ని డాక్యుమెంట్స్ కలిగి ఉండాలని, వాహనాలపై పరిమితి కి మించి ప్రయాణిచారదని, తమ వాహనాల నెంబర్ ప్లేట్ ముందు వెనుకవైపు కలిగి ఉండాలని, బుల్లెట్ బండ్లతో శబ్దం, స్టంట్స్ రైడింగ్ చేయకూడదని విజ్ఞప్తి చేశారు. ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తూ నిర్లక్ష్యంగా, దురుసుగా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో భాగంగా జిల్లా పోలీసులు తీసుకునే చర్యలకు ప్రజలంతా సహకరించాలని కాజీపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సుజాత తెలిపారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
07-02-2024


# సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేయడం హేయమైన చర్య

## యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శిగ నసీర్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం



తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి పై బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అనుచిత వ్యాఖ్యలు చేయడం హేయమైన చర్యని జాజిరెడ్డిగూడెం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శిగ నసీర్ గౌడ్ అన్నారు.మండల కేంద్రంలోని అర్వపల్లి పోలీస్ స్టేషన్ లో బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యలపై నిరసన వ్యక్తం చేస్తూ కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మంచిర్యాల నియోజకవర్గ మీటింగ్ లో చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిని చెప్పు తో కొడుతా అని అసభ్య పదజాలంతో దూషించి ప్రజల మనోభావాలను దెబ్బ తీసే విధంగా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డికి వెంటనే బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తుంగతుర్తి నియోజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నర్సింగ శ్రీనివాస్ గౌడ్, తుంగతుర్తి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేల్పుల రమేష్,అర్వపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు మేకల రాంబాబు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బింగి శ్రీకాంత్,రామన్నగూడెం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేష్, అక్కెనపల్లి నవీన్,దర్శనపు కృష్ణమూర్తి,మల్లయ్య, మాదగాని విక్రమ్, వల్లాల కాజా,ఎల్లమ్మకంటి యాదగిరి, నర్సింగ సమ్మయ్య,సైదుల కిరణ్, సాయిని మనోహర్, సంపత్, మామిడి అనిల్,నిమ్మల కుమార్,మాదగాని మహేష్,చేనగాని నరేష్,కుంభం నరేష్,కుంభం రాంబాబు,కోటమర్తి శ్రీకాంత్,కామగాని మధు,కుంభం రవి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ మీటర్‌కి ఆధార్, రేషన్ కార్డు అనుసంధానం చేసుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

బోధన్ నియోజకవర్గంలోని విద్యుత్ వినియోగదారులు గృహ జ్యోతి పథకం కోసం కేవైసి లింక్ చేసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులు చెబుతున్నారు.నెలకు 200 యూనిట్లు ఉచితంగా పొందుటకు వినియోగదారులు మంగళవారం నుండి వినియోగదారుల ఇంటి వద్దకు వచ్చే మీటర్ రీడరుకు వినియోగదారుల యొక్క రేషన్ కార్డు, ఆధార్ కార్డులను, ఫోన్ నెంబర్లు చూపించాల్సి ఉంటుందన్నారు.వీటిని సర్వీస్ నెంబర్‌కు అనుసంధానం చేయుటకు సహకరించి ప్రభుత్వ పథకం ద్వారా లబ్ధి పొందాలన్నారు.

# ప్రగతి సాధించేందుకు లక్ష్యంతో పని చేయాలి



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

ప్రగతి సాధించేందుకు నిర్దేశించుకున్న లక్ష్యాలను గడువులోగా పూర్తి చేసేందుకు లక్ష్యంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు, పంచాయతీల లో పన్నుల వసూళ్లు దగ్గర అంశాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ముందుగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులపై సంబంధిత జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి తో కలిసి కూలి పనుల ప్రగతిపై సమీక్షిస్తూ కూలీల సంఖ్య పెరగాలన్నారు. కూలి పనుల ప్రగతిలో వెనుకబడిన మండలాలైన పెద్దవంగర తొర్రూరు మరిపెడ మండలాల ఎంపీడీవోలను ఆదేశిస్తూ లక్ష్యాలు సాధించాలన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి చర్యలు తీసుకోవాలన్నారు రోజువారి నివేదికలు అందించాలన్నారు. ఆధార్ కు కేవైసీ లింకు చేయడంలో కేసముద్రం గార్ల మండలాలు వెనుకబడి ఉన్నాయని ప్రగతి సాధించాలన్నారు. సీసీ రోడ్లు 20 చేపట్టడం జరిగిందని త్వరితగతిన పూర్తయ్యేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ పంచాయతీలు ఇతర పన్నులతో ఇంటి పన్నుల వసూళ్లు 100% సాధించాలన్నారు. గ్రామాలలో ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా శానిటేషన్ పనులకు ప్రాధాన్యత ఇచ్చి కవర్లు కనిపించకుండా చర్యలు తీసుకుంటూ విక్రయించే వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. తాసిల్దార్ లో ఎంపీడీవోలు రోజువారీగా వసతి గృహాలు పాఠశాలలు అంగన్వాడి కేంద్రాలు తనిఖీలు చేపట్టాలన్నారు. మండల పనితీరుపై ఉన్నతాధికారులు నివేదికలను ఇవ్వాలన్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు ప్రధానంగా శానిటేషన్ కారణమన్నారు అదేవిధంగా విద్యార్థులలో గర్భిణీ స్త్రీలలో పౌష్టికాహార లోపాన్ని సరి చేసేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో లోకల్ బాడీ అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో, జడ్పీ సీఈఓ రమాదేవి డిఆర్డిఏ పిడి సన్యాసయ్య ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# వారసత్వ ఉద్యోగాల్లో నిబంధనలు వద్దు

ఆదిలాబాద్,ఫిబ్రవరి6 : సింగరేణి వారసత్వ ఉద్యోగాల్లో సర్వీస్‌తో నిమిత్తం లేకుండా ఉద్యో గాలు ఇవ్వాలని ఏఐటీయూసీ డిమాండ్ చేసిం ది. వివిధ విభాగాల్లో విధులు నిర్వహించి అనా రోగ్య సమస్యలతో సతమతమవుతున్న సంవత్స రం కాలం ఉన్న కార్మికులందరికీ ఎలాంటి షరతులు లేకుండా వారసత్వ ఉద్యోగాలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే దశలవారీ ఆందోళనలు చేపడతామన్నారు. ప్రభుత్వం ఉద్యోగ ప్రకటన చేసే వరకు పోరా టాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఎలాంటి షరతులు లేకుండా ఒక్క రోజు సర్వీసు ఉన్న కార్మికుల వారసులందరికీ ఉద్యోగాలు ఇవ్వా లని డిమాండ్ చేశారు. సుదీర్ఘ కాలంగా సింగ రేణిలో విధులు నిర్వహిస్తూ సంస్థకు రూ.కోట్ల లాభాలను ఆర్జించేందుకు భాగస్వాములైన తమకు వారసత్వ ఉద్యోగాల్లో అవకాశం లేదని పేర్కొనడం అన్యాయమన్నారు.

# భువనగిరి ఎస్సీ హాస్టల్లో చోటు చేసుకున్న సంఘటన విషాదకరం...

**హాస్టల్ పరిసర ప్రాంతాలని అనుమానాస్పదంగా ఉన్నాయి.**

**డిగ్రీ కళాశాల, హాస్టల్ యాజమాన్యం విచారణ అధికారులకు సహకరించాలి**

**పోలీసులు పారదర్శకంగా విచారణ జరిపి నిందితులను శిక్షించాలి**

**జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**







టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో కలిగి ఉన్న ఎస్సీ హాస్టల్లో గత శనివారం ఇద్దరు పదవ తరగతి అమ్మాయిలు ఆత్మహత్యలకు పాల్పడటం అత్యంత విషాదకరమైన సంఘటన అని తెలంగాణ రాష్ట్ర జాగృతి పార్టీ అధ్యక్షురాలు టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆవేదన వ్యక్త పరిచారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సాయకృప డిగ్రీ కళాశాలలో కలిగి ఉన్న ఎస్సీ హాస్టల్లో విద్యార్థినులు ఉంటున్న వసతి గృహాన్ని సందర్శించారు. విద్యార్థులకు అందవలసిన వసతులను, హాస్టల్ ప్రాంగణమంతా తిరిగి పరిశీలించారు. ఇద్దరు పదవ తరగతి విద్యార్థులు ఫ్యాన్‌కు ఉరి వేసుకుని మృతి చెందిన డార్మెంటరీ హాల్ ను కూడా నిశితంగా పరిశీలించారు. అందుబాటులో ఉన్న హాస్టల్ పనిమనిషితో గత శనివారం రాత్రి హాస్టల్లో చోటుచేసుకున్న పరిణామాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ పదవ తరగతిలో విద్యా ఆభ్యాసిస్తున్న వైష్ణవి,భావ్య అను ఇరువురు మృతి చెంది నాలుగు రోజులు గడుస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు సరైన కారణాలను ఇటు తల్లిదండ్రులకు, వారి కుటుంబ సభ్యులకు, సమాజానికి తెలుపక పోవడంలో విఫలమవుతున్నారని జాగృతి కవిత ఆవేదన వ్యక్తపరిచారు. హాస్టల్ బిల్డింగ్ దిగువ భాగమంతా అస్తవ్యస్తంగా అనుమానాస్పదంగా ఉన్నాయని కవిత ఆవేదన వ్యక్తపరిచారు. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ జంట ఆత్మహత్యల లోగుట్టు రహస్యాన్ని, జిల్లా యంత్రాంగం, సంబంధిత పోలీసు అధికారులు సత్వరమే సమగ్ర విచారణ జరిపి దోషులను నిర్ధారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కవిత అన్నారు. ఎస్సీ హాస్టల్ ప్రాంగణంలో వేలుపలి వ్యక్తులు వచ్చి పోయే వారన్న సమాచారం కొందరు వ్యక్తులు తమకు తెలిపారని, ఈ నేపథ్యంలో విచారణ జరిపే అధికారులు వేలుపలి వ్యక్తుల ప్రమేయం ఏ మేరకు ఉన్నదన్న విషయాన్ని స్పష్టం చేయాలని కోరుతున్నారు. ఇది ఇలా ఉండగా విచారణ అధికారులకు సాయి కృప డిగ్రీ కళాశాల యాజమాన్యం సహకరించాలని కవిత కోరారు. అదేవిధంగా ఈ సంఘటనపై రోజుకో తరహాలో వెలుగు చూస్తున్న అనుమానాస్పద విషయాలను పోలీసులు నిగ్గు తేల్చాలని కవిత కోరారు. అంతేగాక విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పిల్లల మానసిక స్థితిగతులను ఆలోచించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని అభిప్రాయపడ్డారు. చదువు అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులు చదువు ఒత్తిడి కారణంగా ఏమైనా ఒత్తిడికి గురరౌతునారాన్న విషయాన్ని పసిగట్టాల్సిన అవశ్యకత ఎంతైనా ఉన్నదని కవిత అభిప్రాయపడ్డారు. . ఇతరేత కారణాలతో, చదువు ఒత్తిడితో ఆత్మహత్యలకు పాల్పడే ఆస్కారం ఉందని కవిత వివరించారు. ఇటువంటి కష్టమైన పరిస్థితులను అధిగమించేందుకు హాస్టల్ అధికారులు ప్రతి రెండు నెలలకు ఒకసారి మానసిక వైద్యులతో క్లాసులు నిర్వహించాల్సి ఆవశ్యకత హాస్టల్ వార్డెన్ సోషల్ వెల్ఫేర్ అధికారులపై ఉండాలని తన ప్రధాన భాదనాన్ని కవిత తెలిపారు. అంతేగాక వారిరువురి ఆత్మహత్యలకు ఇంకేమైనా అంతరంగిక విషయాలు దాగి ఉన్నాయా అన్న విషయాన్ని కూడా అధికారుల విచారణలో నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. జిల్లా విద్యాశాఖ, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు పిల్లల చదువు పాడుగాకుండా అందుబాటులో ఉన్న ఆడపిల్లల హాస్టల్ లలో,కానీ పట్టణ శివారులోని కస్తూర్బా వసిపి గృహానికి మార్చి పిల్లల భవిష్యత్తును కాపాడాలని ఆమె అధికారులతో కోరారు. మృతి చెందిన పేద విద్యార్థినుల కుటుంబాలకు ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు నిజామాబాద్ జిల్లా బృందం ఖరారు







టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

తెలంగాణ రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీలకు నిజామాబాద్ జిల్లా బృందం ఖరారు అయింది. జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సురేష్ ఆధ్వర్యంలో స్థానిక డీఎస్ఏ స్విమ్మింగ్ పూల్ ప్రాంగణంలో గల రెజ్లింగ్ హాల్లో నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి పాల్గొన్న క్రీడాకారులను ఆయా వయోపరిమితులలో విభజించి పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లా మల్లయోధుల బృందానికి ఎంపిక చేశారు. ఎంపికైన జిల్లా బృందం ఈనెల 7న వరంగల్ జిల్లాలోని హనుమకొండలో జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి పోటీలకు ప్రాతినిధ్యం వహించనుందని కార్యదర్శి సురేష్ తెలిపారు. ఈ ఎంపికలకు ఆర్గనైజింగ్ సెక్రటరీ టి. శ్రీనివాస్ రెఫరీగా వ్యవహరించారు. అనంతరం జరిగిన ముగింపు కార్యక్రమానికి జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు భక్తవత్సలం ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాకు రెజ్లింగ్ లో విశిష్ట చరిత్ర ఉందని ఆ పరంపరను అదేవిధంగా ఈతరం సైతం కొనసాగించాలని ఆయన ఆకాంక్షించారు. రెజ్లింగ్ క్రీడారంగా అభివృద్ధి కోసం తనవంతు సహాయ సహకారాలను అందిస్తానని ఆయన తెలిపారు. అదేవిధంగా విశిష్ట అతిథిగా హాజరైన నిజామాబాద్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్, మాజీ జిల్లా కార్యదర్శి పి. నర్సింగరావు మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో గోల్డ్ మెడల్ సాధించిన విజేతకు తనవంతుగా ట్రాక్ సూట్ ను స్పాన్సర్ చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రాజ్ కుమార్ సుబేదార్, ప్రధాన కార్యదర్శి సురేష్, నిర్వహణ కార్యదర్శి టి. శ్రీనివాస్, కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# 17ఎంపి సీట్లు గెలవడమే బిజెపి లక్ష్యం

## ఈసారి మా తడాఖా చూపిస్తాం

## బిజెపి జాతీయ ప్రధానకార్యదర్శి బండి సంజయ్

కరీంనగర్,ఫిబ్రవరి 6 : రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో హైదరాబాద్ సహా తెలంగాణలోని 17 ఎంపీ స్థానాలను సాధించడమే బీజేపీ లక్ష్యమని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ జోస్యం చెప్పారు. హైదరాబాద్ తమ జాగీరని ఎంఐఎం భావిస్తోందని, పాతబస్తీలోని హిందువులంతా ఓటు బ్యాంకుగా మారి బీజేపీని గెలిపించబోతున్నారని చెప్పారు. కరీంనగర్ లోని 48వ డివిజన్ లోని బ్రాహ్మణవాడలో 20 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం 58వ డివిజన్ లో ఎంపీ లాడ్స్ నిధులకు సంబంధించి రూ.10 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో హైదరాబాద్ సహా తెలంగాణలోని 17 ఎంపీ స్థానాలను కైవసం చేసుకోవడమే బీజేపీ లక్ష్యంగా పనిచేస్తోంది. ఇప్పటి వరకు హైదరాబాద్ ఎంఐఎం జాగీరని భావించారు. కానీ పాతబస్తీలోనూ హిందువులంతా ఓటుబ్యాంకుగా మారబోతున్నరు. హైదరాబాద్ పై కాషాయ జెండాను ఎగరేయబోతున్నామన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్ సహా రాష్ట్రంలో లక్షలాది భోగస్ ఓట్లున్నట్లు ఆధారాలు సేకరించాం. అట్లాగే పెద్ద ఎత్తున ఓట్లు కూడా గల్లంతయ్యాయి. ఓటర్లను సుదూర ప్రాంతాల్లోని పోలింగ్ బూత్ లకు కేటాయించడంతో ఓటింగ్ శాతం కూడా తగ్గింది. వీటికి సంబంధించి బీజేపీ నేతలు మర్రి శశిధర్ రెడ్డి, ఆంటోనీరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ బృందం అన్ని ఆధారాలతోసహా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. దీనికితోడు కొత్త ఓటర్లను నమోదు చేయిస్తున్నాం. రాష్ట్రంలోని ప్రజలంతా పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి ఓటేస్తామని అసెంబ్లీ ఎన్నికలకు ముందే ఒక నిర్ణయానికి వచ్చారు. అన్ని సర్వేలు, జాతీయ మీడియా సంస్థలు సైతం బీజేపీ తెలంగాణలో అత్యధిక సీట్లను గెలవబోతోందని నివేదికలు కూడా ఇచ్చాయని బండి సంజయ్ స్పష్టం చేశారు. అయోధ్య దర్శనానికి వెళ్లే భక్తుల కోసం రైల్వే శాఖ ప్రత్యేకంగా రైళ్లను ప్రకటించింది. బీజేపీకి సంబంధం లేదు. భక్తులు అయోధ్య వెళ్లి ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతోనే రైలు ప్రయాణంసహా అన్ని రకాల వసతి సౌకర్యాలను కల్పిస్తూ భక్తులను ఒక్కో పార్లమెంట్ సెగ్మెంట్ నుండి రైళ్లను ప్రత్యేకంగా వేసింది. గావ్ ఛలో అభియాన్ లో భాగంగా ప్రతి నాయకుడు ఒక్కో గ్రామానికి వెళ్లి పల్లె నిద్ర చేయాలి.

# అడవుల రక్షణకు చర్యలు

భద్రాద్రి కొత్తగూడెం,ఫిబ్రవరి6 : జిల్లాలో అటవీ భూములను ఆక్రమించే వారిని, అటవీ జంతువులను వేటాడే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసారు. ఇలాంటి వారిని గుర్తించి కఠి న చర్యలు తీసుకోబోతున్నారు. ఇందు కోసం పోలీస్, అటవీశాఖలు సంయుక్తంతో పనిచేసి అటవీ సంపదను కాపాడాలన్న లక్ష్యంతో కా ర్యాచరణ సిద్ధం చేశారు. అటవీ, పోలీస్ శాఖ లు సమన్వయంతో జిల్లాలో అటవీ సంపదను కాపాడుకోవాలన్నారు. అటవీ సంపద ఎక్కువగా ఉన్న జిల్లాల్లో ఒక్కటైన భద్రాద్రి కొత్త గూడెం జిల్లాలో అటవీ సంపద అక్రమార్కుల పాలు కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకో వాలన్నారు. అటవీ సంపదను కాపాడుకునే ం దుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు తయా రు చేయాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న చెక్‌పోస్టులతో పాటు అదనంగా ఆరు చెక్‌పో స్టుల ఏర్పాటునకు ప్రభుత్వానికి నివేదిక పంపి నట్లు తెలిపారు. కలప అక్రమ రవాణా చేసే వారిపై ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. APTEL/2007/22828 CELL: 9948189066

జనరల్ న్యూస్ GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

బుధవారం,
07-02-2024



# సరిహద్దులగుండా చౌకబియ్యం

## చెక్‌పోస్టులతో అడ్డుకునే యత్నాలు



నిజామాబాద్,ఫిబ్రవరి6 : ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు పంపిణీ చేస్తున్న బియ్యం పక్కదారి పట్టకుండా చర్యలు చేపట్టింది. క్రమంగా చౌకధరల దుకాణాలను తనిఖీ చేస్తూ సరుకుల పంపిణీని, స్టాక్ నిల్వలను, రేషన్ బియ్యం రీసైక్లింగ్ కాకుండా, మిల్లర్లు రైతుల నుంచి కొనుగోలు చేసిన పంటలు వివరాలను సేకరిస్తారు. పంటల అక్రమ నిల్వలను సైతం పరిశీలిస్తారు. అక్రమ రవాణా కాకుండా చర్యలు తీసుకుంటారు. దీంతో ప్రజా పంపిణీ దుకాణాల ద్వారా పంపిణీ చేసే సరకులు పక్కదారి పట్టే అవకాశాలు ఉండవు. రేషన్ డీలర్లు సైతం కార్డుదారుల నుంచి ఎక్కువ ధరకు బియ్యాన్ని కొనుగోలు చేసి అంతకంటే ఎక్కువ ధరకు వ్యాపారులకు అమ్ముతున్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు లారీల ద్వారా రేషన్ బియ్యం, ఇతర వస్తువులు సరఫరా చేస్తారు. ఎంఎల్ఎస్ పాయింట్లలో కంట్రోల్ రూంను ఏర్పాటు చేసి బియ్యం సరఫరా చేసే వాహనాల్లో జీపీఎస్ పరికరాల ను అమర్చారు. ఫలితంగా రేషన్ వస్తువులు సక్రమంగా దుకాణాలకు చేరే అవకాశాలున్నాయి. ప్రతి నెలా ఒకటో తేదీ నుంచి 15 వరకు రేషన్ దుకాణాల డీలర్లు లబ్ధిదారులకు బియ్యం సరఫరా చేస్తారు. ఈ బియ్యం తీసుకుంటున్న కొంతమంది వినియోగిస్తుండగా, మరికొందరు అధిక ధరలకు అమ్ము కుంటున్నారు. పౌరసరఫరాల శాఖ ఆ ధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందాలు సైతం రేషన్ దుకాణాలతో పాటు వివిధ ప్రాంతాల్లోని కిరాణ దుకాణా ల్లో తనిఖీలు నిర్వహిస్తున్నాయి. రేషన్ బియ్యాన్ని కొనుగో లు చేసిన దుకాణాదారులపై కేసులు నమోదు చేస్తున్నాయి. జిల్లా నుంచి రేషన్ బియ్యం మహారాష్ట్ర ఇతర ప్రాంతాలకు సైతం అక్రమంగా రవాణా అవుతోంది. గిరిజన ప్రాంతాల్లో దుకాణదారులు బియ్యాన్ని తీసుకొని బదులుగా ఇతర నిత్యావసర వస్తువులను ఇస్తున్నారు. నలుగురు విశ్రాంత అధికారులతో పౌరసరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఉద్యోగ విరమణ చేసిన ఎస్పీ స్థాయి అధికారితోపాటు, డిప్యూటీ డైరెక్టర్, ఏఎస్‌వో, సబ్ ఇన్‌స్పెక్టర్ బృందంలో సభ్యులుగా ఉంటారు. వీరు క్రమంగా చౌకధరల దుకాణాలను తనిఖీ చేస్తూ సరుకుల పంపిణీని, స్టాక్ నిల్వలను పరిశీలిస్తారు. బియ్యం, ఇతర వస్తువులు అక్రమ రవాణా కాకుండా చర్యలు తీసుకుంటారు. రేషన్ దుకాణంలో పంపిణీ చేసిన బియ్యం రీసైక్లింగ్ అయి సన్నబియ్యం రూపంలో పాఠశాలలు, వసతిగృహాలకు మరలకుండా చర్యలు తీసుకుంటారు. పౌరసరఫరాలశాఖకు మిల్లర్లు సన్నబియ్యాన్ని సరఫరా చేస్తుండగా, వారు రైతుల వద్ద కొనుగోలు చేసిన బియ్యం వివరాలను సైతం ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం సేకరిస్తుంది. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదల కు పంపిణీ చేసే ఇతర వస్తువులు దుకాణాలకు చేరకుండా నిఘా ఉంచుతారు. పంటల అక్రమ నిల్వలపై సైతం వీరు గుర్తిస్తారు. వీరు ప్రతి నెలా ఇందుకు సంబంధించిన నివేదికను ఉన్నతాధికారులకు అందజేసి అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకుంటారు.

## ఎస్సీ వర్గీకరణపై కాంగ్రెస్ కట్టుబడి ఉంది

హైదరాబాద్,ఫిబ్రవరి 6 : ఎస్సీ వర్గీకరణపై కాంగ్రెస్ కట్టుబడి ఉందని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. సామాజిక న్యాయం, ఎస్సీ వర్గీకరణ, సబ్ ప్లాన్ వంటి అంశాలపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన వాదనలను సుప్రీంకోర్టులో ఏడుగురు సభ్యులతో కూడిన ధర్మాసనం వింటోందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వపక్షాన సీనియర్ న్యాయవాది వివేక్‌ను నియమించామని దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు.వివేక్ పాజిటివ్ వాదనలు వినిపిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రికి దళిత జాతి తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం దళిత, ఆదివాసీలు అస్తిత్వం కోల్పోయేలా వ్యవహరించిందన్నారు. గద్దర్, అందెశ్రీ లాంటి గాయకులను బీఆర్ఎస్ విస్మరించినా కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వారికి సరైన గుర్తింపు ఇచ్చిందన్నారు. సుప్రీంకోర్టుపై సంపూర్ణమైన విశ్వసం ఉందన్నారు. ఎవరికి వ్యతిరేకంగా వర్గీకరణ చెయ్యాలని అడగడం లేదన్నారు. ఎవరి వాటా వారికి దక్కలనే దీని ఉద్దేశ్యమని దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు.

## రేవంత్ అసభ్యపదజాలంపై కవిత ఆగ్రహం

హైదరాబాద్,ఫిబ్రవరి 6 : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. 'ఎక్స్' వేదికగా సీఎం వైఖరిపై మండిపడ్డారు. బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్‌పై అసభ్య పదజాలం ప్రయోగించిన సీఎం రేవంత్ రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఆయనపై పోలీసులు కేసు నమోదు చేయకపోతే న్యాయస్థానాలను ఆశ్రయిస్తామన్నారు. మాజీ ఎమ్మెల్యే, దళిత బిడ్డ బాల్క సుమన్‌పై కేసు నమోదు చేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అవలంబించిన విధానాలనే ప్రస్తుత ప్రభుత్వం అవలంభిస్తోందని విమర్శించారు. తెలంగాణలో ఢిల్లీ రిమోట్ కంట్రోల్ పాలన రాచరిక వ్యవస్థను తలపిస్తోందన్నారు. సూర్యునిపై ఉమ్మేస్తే అది తిరిగి మీ మీదే పడుతుందన్న విషయం రేవంత్ రెడ్డి మర్చిపోవద్దన్నారు. కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి తెలంగాణను సాధించిన కేసీఆర్‌పై రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమని కవిత వ్యాఖ్యానించారు.

## ఆరు గ్యారెంటీల కోసం అవస్థలు: కిషన్ రెడ్డి

హైదరాబాద్,ఫిబ్రవరి 6 : కాంగ్రెస్ పార్టీ పాలన తీరుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలుప్రజల పాలిట గారడీలుగా మారాయని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఫించన్లు, ఇండ్లు, రేషన్ కార్డులు ఇస్తామని చెప్పి ఇంత వరకు వాటి ఊసే ఎత్తడం లేదన్నారు.కాంగ్రెస్ పార్టీకి ఆర్థిక వనరులు ఎట్లా సమకూ ర్చుకుంటుందో స్పష్టత లేదని ఆరోపించారు. అప్పులు తీసుకోవడానికి ప్రభుత్వం ప్రయ త్నిస్తున్నదని పేర్కొన్నారు. పొదుపు సంఘాల మహిళల సమావేశంలో అనేక సమస్యలను తన దృష్టికి తీసుకొచ్చరన్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు.

## బిఆర్ఎస్‌కు మరో బిగ్ షాక్

### కాంగ్రెస్‌లో చేరిన పెద్దపల్లి ఎంపి

### పెద్దల సమక్షంలో కండువా కప్పకున్న వెంకటేశ

### సిఎం రేవంత్, మల్లు భట్టి తదితరుల హాజరు



న్యూఢిల్లీ,ఫిబ్రవరి6 : పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ బీఆర్ఎస్ పార్టీకి మరో బిగ్ షాక్ తగిలింది. వరుసగా నేతలు బిఆర్ఎస్ వీడి కాంగ్రెస్‌లో చేరుతున్నారు. తాజాగా పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. సీఎం, పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, కేసీ వేణుగోపాల్, కాంగ్రెస్ ముఖ్య నేతల సమక్షంలో వెంకటేష్ కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. అంతకుముందు ఢిల్లీలో రేవంత్ రెడ్డితో కలిసి కారులో కేసీ వేణుగోపాల్ నివాసానికి వెళ్లారు. అక్కడ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కాంగ్రెస్ నేతలు మల్లు రవి, హస్తం పార్టీ ముఖ్య నేతలు ఉన్నారు. అందరి సమక్షంలో ఎంపీ వెంకటేష్ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఆయనకు వేణుగోపాల్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మరికొంతమంది వెంకటేష్ అనుచరులు కూడా కాంగ్రెస్‌లో చేరారు. ఈ తరుణంలో వెంకటేష్ నేత కాంగ్రెస్ పార్టీలో చేరడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రస్తుతం వెంకటేష్ పెద్దపల్లి ఎంపీగా ఉన్నారు. ఆయనతో పాటు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బీఆర్ఎస్ నేత మన్నె జీవన్ రెడ్డితోపాటు పలువురు నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కాగా అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత.. పార్లమెంట్ ఎన్నికలపై బీఆర్ఎస్ దృష్టి పెట్టింది. మెజార్టీ లోక్‌సభ స్థానాలు గెలుచుకోవాలన్న టా÷-గ్గ్ం÷ట్‌తో.. బలమైన అభ్యర్థులను బరిలో దింపాలని కేసీఆర్ భావిస్తున్నారు. ఇందులో భాగంగా పెద్దపల్లి సిట్టింగ్ ఎంపీ వెంకటేష్‌ను మారుస్తారన్న చర్చ పార్టీలో మొదలైంది. వచ్చే ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పోటీలో నిలవబోతున్నారన్నది బీఆర్ఎస్ వర్గాల్లో చర్చ మొదలైంది. అసెంబ్లీ ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంట్ స్థానం పరిధిలోని ఏడు స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే విజయం సాధించారు. పెద్దపల్లి ఎంపీగా విజయం సాధించిన తర్వాత పార్టీ నాయకత్వానికి వెంకటేష్‌కు కొంత గ్యాప్ ఏర్పడినట్టుగా సమాచారం. ఈ తరుణంలో వచ్చే ఎన్నికల్లో పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ స్థానంలో మరొకరిని బరిలోకి దింపే ఆలోచన అధిష్టానం చేస్తున్న తరుణంలో వెంకటేష్ కాంగ్రెస్‌లో చేరారు.

## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

(మొదటిపేజీ తరువాయి)

రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంతో గ్రూప్-1 పోస్టుల సంఖ్య 563కి చేరాయి. 2022 ఏప్రిల్ లో 503 పోస్టులకు టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ సమయంలో 3,50,000 మంది దరఖాస్తు చేసుకున్నారు. 2022 అక్టోబర్‌లో గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించగా.. 2,80,000 మంది హాజరయ్యారు. అయితే, ప్రిలిమ్స్ ఫలితాలు విడుదలైనా.. పేపర్ లీకేజ్ కారణంగా ఆ పరీక్ష రద్దైంది. దాంతో 2023 జూన్‌లో మళ్లీ పరీక్షలు నిర్వహించారు. దీనిపై పలువురు అభ్యర్థులు కోర్టును ఆశ్రయించగా.. పరీక్షల నిర్వహణలోని లోపాల నేపథ్యంలో పరీక్షలను రద్దు చేయాలని కోర్టు తీర్పునిచ్చింది. మరోవైపు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సుప్రీంకోర్టును సైతం ఆశ్రయించింది. కానీ, కోర్టులో ఇంత వరకు వాదనలు జరుగలేదు.

## తెలంగాణ భవన్‌కు వచ్చిన కేసీఆర్

### అసెంబ్లీ ఎన్నికల తర్వాత తొలిసారి

### అసెంబ్లీ సమావేశాలకు కెసిఆర్ హజరవుతారు

హైదరాబాద్,ఫిబ్రవరి 6 : అసెంబ్లీ ఎన్నికల తరువాత తొలిసారి తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల తరువాత కేసీఆర్ తన నివాసంలో కిందపడటంతో ఆస్పత్రిలో చేర్పించారు. వైద్యులు కేసీఆర్ కు పరీక్షలు నిర్వహించి తుంటి సర్జరీ చేశారు. తుంటి సర్జరీ అనంతరం కేసీఆర్ ఇటీవల కోలుకున్నారు. దీంతో ఈనెల 2న అసెంబ్లీలోని స్పీకర్ కార్యాలయంలో కేసీఆర్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆ తరువాత పార్లమెంటరీ సమీక్షా సమావేశాల్లో కేసీఆర్ తరచూ పాల్గొంటున్నారు. కేసీఆర్ తెలంగాణ భవన్ కు వస్తున్నారని తెలుసుకున్న పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తెలంగాణ భవన్ వద్దకు చేరుకున్నారు. కేసీఆర్ సీఎం.. కేసీఆర్ సీఎం అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. మహిళా నేతలు ఆయనకు తిలకం దిద్దారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అసెంబ్లీకి హాజరవుతారని, ఇచ్చిన హామీల అమలుపై కాంగ్రెస్ పార్టీని నిలదీస్తారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. కేసీఆర్ సెకండ్ ఇన్నింగ్స్ మీరే చూస్తారని వ్యాఖ్యానించారు. కేసీఆర్ ఉద్యమ నాయకుడు, ప్రజానాయకుడు, రానేరాదన్న తెలంగాణను 14ఏళ్లు పోరాడి సాధించిన నేత కేసీఆర్ అని హరీష్ రావు అన్నారు. తెలంగాణ సంక్షేమం కోసం, ప్రజల అభివృద్ధికోసం అలుపెరగని పోరాటం చేస్తారు, రాబోయే రోజుల్లో మీరే చూస్తారు అంటూ హరీష్ రావు వ్యాఖ్యానించారు.

## విధుల్లో అలసత్వం వహిస్తే వేటు తప్పదు

- విద్యార్థినుల తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రభుత్వ వసతి గృహాల నిర్వహణ ఉండాలి
- విద్యార్థినుల ఆత్మహత్యలపై సమగ్ర విచారణ జరుగుతుంది
- దోషులను వదిలిపెట్టే ప్రసక్తే లేదు.. హాస్టల్ వార్డెన్ శైలజ పై వేటు తప్పదు
- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జెండగే హెచ్చరిక

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



బడుగు బలహీన వర్గాల నిరుపేద కుటుంబాల పిల్లల విద్యాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం హరిజన గిరిజన మైనార్టీ గురుకులాల పాఠశాలలో ఏర్పాటు చేసిందని, ప్రభుత్వ ఆశయాలను పూర్తి చేసేందుకు వసతి గృహాల నిర్వహణ అధికారులపై గణనీయమైన బాధ్యతలు ఉన్నాయని భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు కే. జెండగే అధికారులకు హితబోధ చేశారు. గత శనివారం భువనగిరి జిల్లా కేంద్రంలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో పదవ తరగతి లో విద్య అభ్యసిస్తున్న ఇరువురు విద్యార్థినులు ఫ్యాన్‌కు ఉరివేసుకొని మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ హృదయ విదారక సంఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం కూడా అధికారులు గమనించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎస్సీ గురుకుల పాఠశాలలో నివసిస్తున్న విద్యార్థినులలో కేవలం 14 మంది విద్యార్థులే పదవ తరగతిలో విద్య అభ్యసిస్తున్నారని కలెక్టర్ హనుమంతు కె. జెండగే టైమ్స్ ఆఫ్ వార్తతో తెలిపారు. ఈ వసతి గృహంలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి అందుబాటులో ఉన్న వసతి గృహాలలో పిల్లలను అడ్జస్ట్ చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. కొన్ని సున్నితమైన విషయాలను బహిరంగంగా చర్చ జరపలేమన్నారు. ప్రభుత్వ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థినుల తల్లి దండ్రులలో నమ్మకాన్ని నిల బెట్టేలా వసతి గృహాల నిర్వహణ అధికా రులపై బాధ్యతలు ఉండాలని వివరించారు, విద్యార్థిన ుల సైకాలజీ కనుగుణంగా వసతి గృహాల అధికారులు వారితో కలిగొలుపుగా ఉండాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని, ఇప్పుడే వారిలో మానసిక ధైర్యం, చదువుపై శ్రద్ధ వహించే విధంగా వ్యవహరించాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని కలెక్టర్ గుర్తు చేశారు. ఈ మేరకు మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలు లో, జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ వసతి గృహాల వార్డెన్లు, సంక్షేమ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశానని, వారి పనితీరును సమీక్షించామన్నారు. అంతే గాక విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టేలా, వసతి గృహాల నిర్వహణ అధికారులపై బాధ్యతలు ఉండేలా ఆదేశాలు జారీ చేయనున్నానని తెలిపారు. విద్యార్థులతో అధికారులు స్నేహ పూర్వక వాతావరణంలో ఉండాలని అంతే గాక, విద్యార్థులకు గార్డియన్ లుగా ఉన్నామన్న నమ్మకాన్ని వారిలో కలిగించాలని కలెక్టర్ అదికారులతో కోరారు. విద్యలో వెనుకబాటులో ఉన్న విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. మీరు చేసే ప్రతి పనిని సేవాభావం ఉండే ఉండే విధంగా వసతి గృహాల అధికారులు వ్యవహరిం చాలని కోరారు. అబ్ నార్మల్ గా వున్న విద్యార్థుల గుర్తించి వారి స్థితిగతులను వారి తల్లిదండ్రులకు పిలిపించి వారితో ప్రత్యేకంగా సంప్రదించి భవిష్యత్తు కార్యచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని కలెక్టర్ అధికారులతో కోరారు. హాస్టళ్లలో తరచూ విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులు ఇచ్చే ఫిర్యాదుల పట్ల అలక్ష్యం చేయవద్దని, ఫిర్యాదులను విచారించాలని, విద్యార్థులలో అభద్రతాభావం కలుగకుండా చూడాలని, తీవమైన ఫిర్యాదులను అసలు తిరస్కరించకూడదన్నారు. మీ ఆధీనంలో ఉన్న సిబ్బంది, వారి ప్రవర్తనలను నిశితంగా పరిశీలిస్తుండాలని, సాయంత్రం 5 గంటల తరువాత ఎవరినీ వసతి గృహాలలోనికి అనుమతించవద్దని, కూరగాయలు, ఇతర సరుకులు సమకూర్చే వారిని సైతం పగటి సమయాలలోనే అనుమతించాలని, విద్యార్థినులకు సంబంధంలేని ఇతరేతరులకు హాస్టల్ లోపలికి అసలు అనుమతించ కూడదని హెచ్చరించారు. కౌన్సిలింగ్ అవసరమున్న చోట కౌన్సిలింగ్ సెషన్స్ ద్వారా విద్యార్థు లలో మనోధైర్యం పెరిగేలా కృషి చేయాలని, తల్లిదండ్రులు దూరంగా ఉన్నందున మీరే వారికి ధైర్యంగా ఉన్నామనే విషయం వారికి అర్థమయ్యేలా మీ ప్రవర్తన ఉండాలని సూచించారు. అలాగే పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున ప్రతి ఒక్క విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని, వీక్ గా ఉన్న వారి పట్ల అదనపు క్లాసులు కల్పించాలని ఆదేశించారు. వసతి గృహాలలో పారిశుద్య చర్యలు పకడ్బందీగా నిర్వహించాలని, లోటు పాట్లు లేకుండా వసతులు కల్పించాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జి.వీరారెడ్డి, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు ఎ.భాస్కరరావు, ఎస్.సి.కార్పోరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు శ్యాంసుందర్, బిసి, మైనారిటీ సంక్షేమ శాఖల అధికారి యాదయ్య, సహాయ సాంఘిక సంక్షేమ అధికారులు, ఆశ్రమ పాఠశాలల ప్రిన్సిపాల్స్, వసతి గృహాల వార్డెన్లు పాల్గొన్నారు.

## కృష్ణా ప్రాజెక్టుల కోసం మరో ఉద్యమం

(మొదటిపేజీ తరువాయి)

సాధించి తెలంగాణ హక్కులను కాపాడుకున్న స్ఫూర్తితోనే.. నేడు మరో ప్రజా ఉద్యమాన్ని నిర్మించి హక్కులు భంగం వాటిల్లకుండా చూసుకునే బాధ్యత బీఆర్ఎస్ కార్యకర్తలది.. తెలంగాణ ఉద్యమ కారులదేనని కేసీఆర్ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అనాలోచిత వైఖరి కృష్ణా బేసిన్‌లోని దక్షిణ తెలంగాణ రైతాంగ సాగునీటి హక్కులపై గొడ్డలి పెట్టులా మారిందని కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కేఆర్ఎంబికి సాగర్ శ్రీశైలం సహా కృష్ణా నదిమీద ప్రాజెక్టులను అప్పజెప్పి కేంద్రం చేతికి మన జుట్టు అందించిందని కాంగ్రెస్ ప్రభుత్వ తెలంగాణ వ్యవసాయ రైతాంగ వ్యతిరేక నిర్ణయాలను తీవ్రంగా ఖండిస్తున్నామని.. ప్రజా క్షేత్రంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రమాదకర ధోరణిని ఎండగడుతామని బీఆర్ఎస్ అధినేత ప్రకటించారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆధ్వర్యంలో కృష్ణా బేసిన్ పరిధిలోని పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ ప్రముఖులతో ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణా నదిపై ప్రాజెక్టులను రాష్ట్ర ప్రభుత్వం కేఆర్ఎంబి కి అప్పగించడం వల్ల రాష్ట్ర రైతాంగానికి తలెత్తే నష్టాలు పర్యవసానాలు పై చర్చ నిర్వహించారు. కృష్ణా ప్రాజెక్టులు నదీ జలాలపై రాష్ట్ర హక్కులను కాపాడుకునేందుకు.. రాష్ట్ర ప్రభుత్వ రైతాంగ వ్యతిరేఖ వైఖరిపై చేపట్టవలసిన తదుపరి కార్యాచరణపై కేసీఆర్ నేతలందరికీ దిశానిర్దేశం చేసారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ సాగునీరు తాగునీటి హక్కులకోసం పోరాడడమే కాకుండా.. 'మా నీళ్లు మాకే' అనే ప్రజా నినాదాన్ని స్వయంపాలన ప్రారంభమైన అనతికాలంలోనే నిజం చేసి చూయించిన ఘనత బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. కేఆర్ఎంబి పేరుతో కృష్ణా నదీ ప్రాజెక్టులపై తెలంగాణ కున్న హక్కులను కైవసం చేసుకునేందుకు కేంద్రం వేసే ఎత్తుగడలను ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ కేంద్రం వత్తిళ్ళను తట్టుకుంటూ పదేండ్లపాటు బిఆర్ఎస్ ప్రభుత్వం తీవ్రంగా కృషి చేసి కాపాడిందన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వ అవగాహన రాహిత్యంతో సంతకాలు చేసి తీసుకున్న నిర్ణయం వల్ల భవిష్యత్తులో ప్రాజెక్టుల కట్టలమీదికి కూడా పోలేని పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేసారు. దీన్ని ప్రజా మద్దతుతో తిప్పికొడుతామన్నారు. తద్వారా హైదరాబాద్ రంగారెడ్డి, నల్గొండ, ఖమ్మం, మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాల ప్రజలకు సాగునీరు తాగునీరు అందక తిరిగి కరువుకోరల్లో చిక్కుకునే ప్రమాదం పొంచివున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రమాదకర మూర్ఖపు వైఖరిని తిప్పికొట్టి కృష్ణా జలాలపై ప్రాజెక్టులపై తెలంగాణకు రావలసిన వాటాను హక్కులను నూటికి నూరుశాతం కాపాడేందుకు ఎందాకనైనా పోరాడాల్సిందేనని కేసీఆర్ అధ్యక్షతన జరిగిన బిఆర్ఎస్ పార్టీ ఉన్నత స్థాయి సమావేశం తీర్మానించింది.ఈ క్రమంలో కృష్ణా ప్రాజెక్టుల కోసం పోరాటం చేయాలని మాజీ సీఎం కేసీఆర్ నిర్ణయించారు. ఈ నెల 13న నల్గండలో భారీ బహిరంగ సభ నిర్వహించి, ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలివి లేదని విమర్శించారు. బీఆర్ఎస్ కు పోరాటం కొత్తకాదని, రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని పార్టీ నేతలతో జరిగిన సమావేశంలో కేసీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించడాన్ని బీఆర్ఎస్



తీవ్రంగా వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే. ప్రాజెక్టులను కేంద్రం ఆధీనంలోకి వెళ్లేలా చేస్తున్నారంటూ గులాబీ నేతలు మండిపడుతున్నారు. తాజాగా బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సైతం ఈ అంశానికి సంబంధించి కాంగ్రెస్ సర్కార్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేసీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066